# ప్రజా గొంతుక


తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్  సంపుటి : 2 బులిటెన్ : 283 (కాంప్లిమెంటరీ కాపీ)  25-6 - 2024  పేజీలు : 14

Digital Edition




### టూరిజం స్పాట్ గా ఉమ్మాపూర్
# మహా సముద్రం గండి

- కొండల మధ్య పర్యాటకుల ప్రాంతంగా అభివృద్ధికి ప్రణాళికలు
- చెరువుల్లో వాటర్ నిల్వ ఉంచేలా చర్యలు
- మహా సముద్రం గండి వద్ద గతంలో ఉన్న చెరువులు పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణానికి దాదాపు 7 కిలోమీటర్ల దూరంలో ఉమ్మాపూర్ గ్రామ పరిధిలో గల అత్యంత ఆహ్లాదకరంగా ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన ఎత్తైన పర్వత ప్రాంతాలను మరియు గుట్టల మధ్య ఉన్న మహాసముద్రాల గండి చెరువును జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరితో కలిసి రాష్ట్ర రవాణా మరియు బి సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఎత్తైన గుట్టలను కలుపుతూ మధ్యలో ఉన్న చెరువును చూడడానికి చాలా మంది పర్యటకులు వస్తారని స్థానిక ప్రజాప్రతినిధులు మంత్రి దృష్టికి తీసుకురాగా ఈ ప్రాంతాన్నంతటిని ఓక పెద్ద పర్యటక క్షేత్రంగా చేయడం కోసం టూరిజం శాఖ వారితో సమావేశం నిర్వహించి ప్రణాళికలు బద్ధంగా డెవలప్ చెద్దాం అని అధికారులకు సూచించారు.

# రక్షణ శాఖ భూములు బదలాయించండి

- 2,450 ఎకరాలు ఉన్నాయి
- ఇమారత్ పరిశోధన కేంద్రం (ఆర్‌సీఐ) ఉపయోగించుకుంటున్నరు
- కేంద్ర మంత్రి రాజ్ నాథ్ దృష్టికి తీసుకెళ్లె సీఎం రేవంత్
- భూములు వెంటనే అప్పగించాలని వినతి
- భూముల పరస్పర బదిలీకి అంగీకరించండి
- వరంగల్ సైనిక్ స్కూల్ అనుమతుల గడువు పునరుద్ధరించండి
- కేంద్ర మంత్రి రాజ్నాథ్ సింగ్ తో సీఎం
- తెలంగాణకు 2.70 లక్షల ఇళ్లు మంజూరు చేయండి
- మనోహర్ లాల్ కట్టర్ కు విజ్ఞప్తి
- మేము 25 లక్షల ఇల్లు నిర్మించాలని అనుకుంటున్నాం
- పీఎంఏవై పెండింగ్ నిధులు విడుదల చేయండి
- ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ నగరంతో పాటు నగరం చుట్టు పక్కల ప్రాంతాల్లో రహదారుల విస్తరణ, ఫ్లైఓవర్లు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు రక్షణ శాఖ భూములు తమకు అవసరమని, ఆర్‌సీఐ రాష్ట్ర ప్రభుత్వ భూములు వినియోగించుకుంటున్నందున రక్షణ శాఖ భూములు 2,450 ఎకరాలు తమకు అప్పగించాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్ర ప్రభుత్వం, రక్షణ శాఖ భూముల పరస్పర బదిలీకి అంగీకరించాలని రక్షణ శాఖ మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

**సైనిక్ స్కూల్‌పై**

వరంగల్ నగరానికి మిగితాది 2లో...





హైదరాబాద్‌లో రహదారుల విస్తరణ, ఇతర అవసరాలకు రక్షణ శాఖ భూములు 2,500 ఎకరాలను తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం కలిశారు. రావిరాల గ్రామంలో తెలంగాణ ప్రభుత్వానికి చెందిన 2,462 ఎకరాల భూములను ఇమారత్ పరిశోధన కేంద్రం (ఆర్‌సీఐ) ఉపయోగించుకుంటున్న విషయాన్ని ముఖ్యమంత్రి రక్షణ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

# నా ప్రత్యర్థులను చేర్చుకోవడం ఇష్టం లేదు



- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి
- నాకు కనీసం సమాచారం ఇవ్వట్లేదు
- 40 ఏండ్లు రాజకీయం చేశాను
- త్వరలోనే నా నిర్ణయం వెల్లడిస్తా

2లో..


# తెలంగాణలో ఐఏఎస్‌ల బదిలీలు..

- ఆమ్రపాలికి కీలక పోస్టింగ్,
- మంత్రి సీతక్కకి కొత్త బాధ్యతలు

2లో..



### గొప్ప వాళ్ళని విమర్శిస్తే గొప్ప వాళ్ళు కాలేరు!




# ఇంటర్ సప్లిమెంటరీ రిజల్ట్స్ విడుదల

- ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు 4.5 లక్షల మంది హాజరు
- కలర్ ప్రింటవుట్ తీసుకోవచ్చు
- మార్చిలో నిర్వహించిన పరీక్షల్లో 61.06 శాతం ఉత్తీర్ణత
- జూన్ 27 నుంచి ఇంజనీరింగ్ కౌన్సెలింగ్
- ఇంటర్ ఫస్టియర్ సప్లిమెంటరీలో 63.86 శాతం ఉత్తీర్ణత
- ఇంటర్ సెకండియర్ సప్లిమెంటరీలో 43.77 శాతం ఉత్తీర్ణత

2లో..



### మీరిచ్చిన ఈ చేయూత
# జన్మజన్మలకు మర్చిపోలేనిది

## బండి సంజయ్ ఎమోషనల్ పోస్ట్



కేంద్ర హోశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్.. ఈరోజు పార్లమెంట్‌లో ఎంపీగా ప్రమాణ స్వీకారం చేశారు. కరీంనగర్ ఎంపీగా రెండోసారి ఎన్నికైన బండి సంజయ్.. తెలుగులో ప్రమాణం చేశారు. అనంతరం ట్విట్టర్ వేదికగా ఎమోషనల్ ట్వీట్ చేశారు. ఈ ట్వీట్‌లో.. తనకు రెండోసారి కూడా ఎంపీగా అవకాశం ఇచ్చిన.. కరీంనగర్ ప్రజలకు, కార్యకర్తలకు, నాయకులకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రమంలో.. తనకు ఇచ్చిన చేయూత జన్మజన్మలకు మిగితాది 2లో...

## డాక్టర్ తెల్లం వెంకట్రావు కు స్టాండ్ సమస్యల పై వినతి పత్రం




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆర్టీసీ అవుట్ గేట్ యూనియన్ వారు స్టాండ్ సమస్యల పై ఆటో యూనియన్ ప్రెసిడెంట్ ఎస్కే.అజీమ్ కలిసి వినతిపత్రాన్ని భద్రాచలం శాసన సభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు కి అందజేశారు.వెంటనే స్పందించిన వెంకట్రావు సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యను పరిష్కరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు బొంబోతుల రాజీవ్,అరికెల తిరుపతిరావు,గాడి విజయ్,ఆటో యూనియన్ సభ్యులు రమేష్,చంటి, వినోద్, సైదులు,సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## చోల్లేటి ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు బ్యాగులు పెన్సిల్ అందజేయుట





ప్రజా గొంతుక జూన్ 24 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

దేవరకొండ మండలం కట్టకొమ్ము తండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాలలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ పేద విద్యార్థులకు చోల్లేటి ట్రస్ట్ సౌజన్యం సహకారంతో చోల్లేటి భాస్కరాచారి పేద విద్యార్థులకు స్కూల్ ఆవరణలో స్కూల్ బ్యాగులను, పెన్సిళ్లు, పెన్నులను అందించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ శ్రీనివాస్ గౌడ్, గ్రామ సర్పంచ్ శివయ్య, జాతీయ అవార్డు గ్రహీతలు చోల్లేటి భాస్కరాచారి, రాసమల్ల నాగయ్య ముదిరాజ్, కూరెళ్ళ కృష్ణచారి, పాఠశాల ఉపాధ్యాయులు పాండురంగారెడ్డి, కాంతయ్య వారు విద్యార్థులకు పెన్సిల్ పెన్నులు బ్యాగులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్య అనేది మనిషికి జ్ఞానాన్ని సామాజిక అభివృద్ధిని అందిస్తుందని విద్యతోటే ప్రపంచాన్ని జయించొచ్చని నేటి బాలలే రేపటి పౌరులు అని మీరందరూ మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తెచ్చి భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడాలని కోరారు. వీరి వెంట తిరుమల రావు, చోల్లేటి మణికంఠ ఉన్నారు.

## రైతుల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే ఇందిరమ్మ రాజ్యం





### ఒకే విడతలో రైతు రుణమాఫీ చరిత్రత్మకం

ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం రైతు రుణమాఫీ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేసిన మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల వరకు రైతులకు బ్యాంకు రుణాలను మాఫీ చేయాలని క్యాబినెట్ మీటింగ్ లో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దీప భాస్కర్ రెడ్డి మహేశ్వరం మండల నాయకులతో కలిసి రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ దేయమని ఆయన అన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీ విడుదలవారీగా చేయడం వల్ల అవి వడ్డీకే సరిపోయేది అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి అని రైతుల సంక్షేమం కోసం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీలను అమలు చేస్తుందన్నారు. కోట్ల రూపాయలు మాఫీ కానున్నాయని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో రఘు మా రెడ్డి. కాకి ఈశ్వర్ ముదిరాజ్. ఎంపీపీ సునీత అంద్యనాయక్. గ్రామ శాఖ అధ్యక్షులు బంగారు గల లాజర్ ఆవుల యాదయ్య. ప్రశాంత్ రెడ్డి. మాజీ జెడ్పిటిసి జంగయ్య. ఎస్టీ సెల్ అధ్యక్షులు రాజు నాయక్. ఒత్తుల రఘుపతి. గతగుట్టి జంగయ్య. పాండు నాయక్. ఇంద్రకంటి వెంకటేష్. ఏపూరి నరసింహ. తదితరులు పాల్గొన్నారు

# గోపరాజుపల్లి లోరుణమాఫీ నిర్ణయం పట్ల హర్షం

వలిగొండ జూన్ 24.ప్రజా గొంతుక ప్రతినిధి

శుక్రవారం జరిగిన తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ సమావేశాల్లో రైతులకు రెండు లక్షల రూపాయల వరకు పంట రుణాల మాఫీ పై రేవంత్ రెడ్డి సర్కార్ నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మకమైనదని, వలిగొండ మండలంలోని గోపరాజు పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సోమవారం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ నిర్ణయం రాష్ట్ర రైతాంగానికి శుభ పరిణామం తో పాటుగా చారిత్రాత్మకమైనదని కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చినహామీ ప్రకారం క్యాబినెట్ మీటింగ్ లో నిర్ణయం తీసుకోవడం తెలంగాణ రాష్ట్ర రైతంగానికి పండగ రోజు అని. గ్రామ శాఖ అధ్యక్షుడు సలిగంజి బిక్షపతి అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని...గత%శీ%లో బిఆర్ఎస్ పార్టీ లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి రెండుసార్లు గెలిచి కూడా నాలుగు విడతలు గా ఐదు విడతలు అని రైతులను మభ్య పెట్టి, కొంత మంది రైతులకు చేసినా ఇచ్చిన డబ్బులు బ్యాంకు లకు వడ్డీకి సరిపోలేదని ఆయన ఎద్దేవ చేశారు.రుణమాఫీ చేయకుండా రైతులను దారుణంగా మోసం చేసారు అని ఆయన అన్నారు. అందుకే రైతాంగం కెసిఆర్ ను బిఆర్ఎస్ పార్టీని ఓడించి తగిన బుద్ధి చెప్పారని అన్నారు, కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్



ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ కూడా అన్ని నెరవేరుస్తుందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పాలకూర్ల శీను. సంగిశెట్టి రమేష్. ఏనుగుల లింగయ్య. సలి గంజి. నరసయ్య. పాలకూర యాదయ్య సలిగంజి పృధ్వి. పైల యాదయ్య. సలిగంజి రాకేష్. దొండ లింగయ్య గౌరయ్య వెంకటయ్య ఎనుగుల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# పర సంబంధమైన ప్రేమ మాత్రమే ఎన్నడూ తప్పిపోదు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతి నిధి నక్కల లింగారెడ్డి అనుముల మండలం (హాలియా మున్సిపాలిటీ)

మన హృదయంలో అభివృద్ధి చెండ్డే అణు మాత్రమైనా ప్రేమ లేనిస్థితి ప్రతిచోట విస్తరింపబడే రంగు యొక్క మరకవలె ఉంటుంది, ఇది క్రమంగా ఒక ఊహించని బలహీన సంఘటన సమయంలో ఆత్మను సంధిస్తుంది. ఈ నష్టం క్రీస్తు శరీరమును కూడ నాశన పరచగలదు.మరియు ఈ నష్టము మరమ్మతు చేయలేని స్థితికి మారి పోగలదు ప్రేమ యొక్క మార్గములో నడుచుట అంత తేలిక అయిన విషయమేమీ కాదు. మనము ఈ మార్గంలో వెళ్ళవలెనని దృఢముగ నిశ్చయించినట్లయితే, మనము తప్పనిసరిగా గట్టిగా పోరాడుటకు సిద్ధపడవలెను. ఎందుకనగా క్రీస్తువలె మన యజమాని ఎవరైతే మనలను ముందుకు నడిపించునో ఆమార్గం ద్వారా వెళ్ళెను. మనలను చుట్టుముట్టిన కొన్ని పరిస్థితులు మన మానవ ప్రేమను మాయవలె అదృశ్యము చేయును

ఉదాహరణకు దేవుడు సేవ చేయుటకు మనకిచ్చిన ప్రదేశంలో,అక్కడ కొన్ని ఆత్మలను దేవుని బిడ్డలుగా మార్చుటకు నడిపించబడినట్లయితే వారు ఒకరోజు క్రీస్తు యొక్క సేవకులుగా మారవలెనని మరియు ఇతరులకు ఆశీర్వాదకరంగా ఉండుటకు అర్హులై ఉండవలెనని నిరీక్షణతో పరిచర్యలో ఎంతో కఠినముగా శ్రమపడి ఉండవచ్చు.ఈ కారణమును బట్టి మన ఆరోగ్యమును కూడా కోల్పోవచ్చు అయితే అయ్యో ఎవరికొరకైతే ఎంతో కష్టపడినామో వారు మన ఆశలను వమ్ముచేసి ఆశించిన ఫలితం ఇవ్వకపోతే ఇటువంటి పరిస్థితులలో మనం ఏమి చేయుదము ఆ ఆత్మ కొరకు శ్రమ పడుటకు మనలను ప్రేరేపించిన ప్రేమనుంచి మనము పక్కకు వెళ్ళుదమా లేక మనము ప్రేమలో స్థిరముగా నిలబడి ప్రార్థనలో కొనసాగుతూ తండ్రీ వారిని క్షమించు వారేమి చేయుచున్నారో వారికి తెలియదు అవును ప్రేమ ఎన్నడూ తప్పిపోదు

(1కొరింధీ.13:8)

మనము ప్రేమ లేని హృదయముతో ప్రేమలేని పరిస్థితిని మనం ఎదుర్కొన్నామా ఇటువంటి పరిస్థితులలో, మనము తప్పనిసరిగా దేవా మా హృదయములో కనబడే అడ్డంకులన్నిటినీ తొలగించుము మరియు మీ ప్రేమను మాలో కుమ్మరింపుము అని బిగ్గరగా



ప్రార్థన చేయవలెను. ఆ విధంగా ప్రార్థన చేయువారిలో మనము కూడా ఒకరముగా ఉండవలెను.ప్రార్థన: మా పరలోకపు తండ్రీ మా మానవ ప్రేమ మండుచున్న సూర్యునిలో వెలసిపోతుంది. మమ్మును నిరంతరం ముందుకు నడిపిస్తూ మరియు మీ పరిశుద్ధాత్మతో అంతమవ్వని పరసంబంధమైన ప్రేమను మాలో నింపుము ప్రభువైన యేసుక్రీస్తు నామములో ప్రార్థిస్తున్నాము తండ్రీ ఆమెన్రచయిత జాక్ పూనెన్

# వ్యవసాయానికి పూర్వ వైభవం..

మాటిస్తే కట్టుబడి నెరవేర్చేది కాంగ్రెస్ ప్రభుత్వం

ఒకే విడతలో రైతు రుణమాఫీ చారిత్రాత్మకం

రైతుల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే రేవంత్ సర్కార్ తపన

రాష్ట్ర క్యాబినెట్ లో పరిగి ఎమ్మెల్యే రాంమ్మోహన్ రెడ్డికి అవకాశం ఇవ్వాలి

లేనిపక్షంలో పెద్దఎత్తున రాస్తార కోలు, ధర్నాలు నిర్వహిస్తాం

జిల్లా కాంగ్రెస్ నాయకులు రాహుల్ నాయక్, విట్టల్ నాయకులు

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):





వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం సాల్విడ్ గ్రామ పరిధిలోని దీప్ల నాయక్ తాండ జిల్లా కాంగ్రెస్ నాయకులు రాహుల్ నాయక్,విట్టల్ నాయకులు ప్రజా గొంతుక దినపత్రికతో ఈ విదంగా మాట్లాడారు.వ్యవసాయానికి పూర్వ వైభవం తీసుకురావడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.మాటిస్తే కాంగ్రెస్ పార్టీ తప్పకుండ నెరవేర్చుతుందని, ఒకే విడతలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చారిత్రాత్మక నిర్ణయమని కొనియాడారు.ఒకే విడతలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తూ రాష్ట్ర క్యాబినెట్,ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నార తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు.ముఖ్యంగా వికారాబాద్ జిల్లాలో పరిగి ప్రాంతం చాలా వెనకబడి ఉందని,రేవంత్ రాష్ట్ర క్యాబినెట్ లో పరిగి ఎమ్మెల్యే రాంమ్మోహన్ రెడ్డికి అవకాశం ఇవ్వాలని అన్నారు.లేనిపక్షంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులతో పెద్దఎత్తున రోడ్లపై రాస్తార కోలు, ధర్నాలు నిర్వహిస్తామని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేయడం గొప్ప విషయం అన్నారు.కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి అని అనాదిగా రైతుల శ్రేయస్సు కోసం వారి సంక్షేమం కోసం పాటుపడ్డ చరిత్ర కాంగ్రెస్ పార్టీదని పేర్కొన్నారు.తెలంగాణలో ముఖ్యమైన జల ప్రాజెక్టులన్ని కాంగ్రెస్ హాయంలోనే నిర్మించిన విషయాన్ని వారు గుర్తు చేశారు. ప్రతి పంటకు నీరందించాలని, ప్రతి చేనును తడపాలని రైతులను ఆర్థికంగా స్థితిమంతులను చేయాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తూ నూతన ప్రాజెక్టులకు సైతం శ్రీకారం చుడుతున్నారని తెలిపారు.వ్యవసాయానికి పునర్వైభవం తీసుకువచ్చి రైతుల కళ్ళలో ఆనందం చూడాలన్నదే రేవంత్ రెడ్డి తపన అన్నారు. అందులో భాగంగా 2 లక్షల రూపాయల రుణమాఫీని ఒకే దఫాలో చేయడంతో రైతులంతా ఆనందంతో సంబరాలు చేసుకుంటున్నారని అన్నారు.రైతు సంక్షేమం కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీతో పాటు రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించడంతో మెరుగైన మార్కెటింగ్ వ్యవస్థను కల్పించడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందని తెలిపారు. రైతులకు అండగా నిలబడుతూ ఒకే దఫాలో రెండు లక్షల రుణమాఫీ చేసిన రేవంత్ సర్కార్ కు,రాష్ట్ర క్యాబినెట్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## "మహేశ్వరం మోడల్ స్కూల్లో వ్యక్తిత్వ వికాసంపై అవగాహనా కార్యక్రమం"

ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో

"ఇన్స్పైర్ అండ్ ఇగ్నైయిట్ ఫౌండేషన్" ఆధ్వర్యంలో కెఎల్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సౌజన్యంతో మరియు ఆర్థిక సహకారంతో మోడల్ స్కూల్లో 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న సుమారు 400 మంది విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం,శాస్త్రీయ పరమైన ఆలోచన,కమ్యూనికేషన్స్ స్కిల్స్,దేశభక్తి,పెద్దలను, తల్లితండ్రులను మరియు ఉపాధ్యాయులను గౌరవించడం లాంటి నైతిక విలువలను బోధించి అదేవిధంగా విద్యార్థుల్లో వున్న ఆత్మన్యూనత భావాన్ని పోగొట్టే విధంగా చక్కని సందేశాన్నిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఆద్యంతం పిల్లలను ఉత్తేజపరుస్తూ వాళ్లకి అర్థం అయ్యేరీతిలో ఉపన్యాసాలు ఇచ్చిన మోటివేషన్ స్పీకర్స్ రంజిత్ , సుధాకర్ అండ్ శ్రీరామ్ సార్ వాళ్ళను ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు సత్కరించి సన్మానించారు.మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ధనుంజయ్.. మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల కోసం ఇంత చక్కటి కార్యక్రమాలను మహేశ్వరం నియోజకవర్గం వ్యాప్తంగా మరియు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలనే ఆలోచనతో పాటు ఆర్థిక సహాయం చేస్తున్న కేఎల్ఆర్ ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ప్రిన్సిపాల్



వారి సేవలను కొనియాడారు. విద్యార్థులు వ్యక్తిగతంగా అభివృద్ధి చెందడంతో పాటు శాస్త్రీయమైన ఆలోచన ధోరణి కలిగి వుంటేనే ప్రస్తుతం సమాజంలో ఉద్యోగాలు,హొదా మరియు మంచి గుర్తింపు వస్తుందని వీటిని పెంచుకునే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ పోటీ సమాజంలో క్రమశిక్షణ,జ్ఞానం మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ ఉంటేనే మనం అభివృద్ధి చెందగలం కాబట్టి విద్యార్థులందరూ తప్పకుండా తల్లిదండ్రులు మరియు గురువులు చెప్పినటువంటి విషయాలను నేర్చుకుంటూ ఉన్నత మైనటువంటి చదువులు చదివి తల్లిదండ్రులకు, గురువులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు

# బుక్కులకు అధిక డబ్బులు వసూలు చేస్తున్న ప్రైవేటు స్కూలు



## - పర్మిషన్ లేని ప్రైవేటు స్కూల్ ను సీజ్ చేసిన అధికారులు

భువనగిరి జూన్ 22 ప్రజా గొంతుక ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లాలోని.చౌటుప్పల్ లో విచ్చలవిడిగా పర్మిషన్ లేకుండా స్కూలు నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటలాడుతున్న విద్యాసంస్థలను సీజ్ చేయాలన్నారు. సోమవారం. బీసీ సంఘం నాయకులు చౌటుప్పల్ టౌన్ లో ఉన్న ప్రైవేటుస్కూల్ కు పర్మిషన్ లేకుండా బుక్కుల అమ్ముతూ క్లాసులు నిర్వహిస్తున్నారు. అడ్మిషన్ల పేరుతో ఒక్కొక్క విద్యార్థి , నుండి 10000 వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్న ప్రైవేటు విద్యాసంస్థలు ఈ విషయాన్ని బీసీ విద్యార్థి సంఘం నాయకులు తెలుసుకొని పర్మిషన్ లేకుండా బుక్కులు ఎలా అమ్ముతున్నారని అడుగుతే ప్రైవేటు విద్యాసంస్థల మనుషులు బిసి సంఘం నాయకులకు పై విద్యార్థిల తల్లిదండ్రులపై దాడికి దిగడంతో ఘర్షణ వాతావరణం అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు వారిలో విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ బీసీ విద్యార్థి సంఘం మహిళ స్టేట్ ప్రెసిడెంట్ కొండే కోటేశ్వరి లను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తీసుకుపోయారు

డీఈవో నారాయణరెడ్డి కి బీసీ సంఘం విషయం తెలియజేస్తే ఎంఈఓ నాగేశ్వర్ రెడ్డి ని పంపి ప్రైవేటు స్కూల్ కు సీల్ విధించడం జరిగింది బీసీ సంఘం నాయకులు మాట్లాడుతూ జిల్లాలో ప్రవేట్ విద్యాసంస్థలు విద్యార్థుల రక్తం తాగుతున్నారు బుక్ ఫీజ్ అని



బడి ఫీజు అని బస్సు ఫీజు అని ట్యూషన్ ఫీజ్ అని డొనేషన్ ఫీజ్ అని ప్రైవేట్ విద్యాసంస్థలు దోచుకుంటున్నారు స్కూల్లో ఎలాంటివి అమ్మొద్దని గైడ్లైన్స్ ఉన్న అవి పెడచెవిన పెట్టి సొమ్ము చేసుకుంటున్నారు పేదల సొమ్మును 2005 ఫీజు నియంత్రం చట్ట అమలులో ఉన్న అవన్నీ పట్టించుకోకుండా విద్యార్థుల రక్తం తాగుతున్నారు అలాంటి ప్రైవేట్ విద్యాసంస్థలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ మంత్రి నియమించి ప్రభుత్వ స్కూల్లో మెరుగైన వసతులు కల్పించాలని ప్రభుత్వం వెంటనే ఫీజు నియంత్రణ చట్టం అమలు తీసుకొచ్చి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం మహిళా స్టేట్ ప్రెసిడెంట్ కొండే కోటేశ్వరి, బీసీ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట నాగరాజు ముదిరాజ్,సురేందర్, విష్ణుమూర్తి, మల్లేశ్వరి,మానస,తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి తరలిస్తున్న వ్యక్తుల అరెస్ట్

ప్రజా గొంతుక న్యూస్/ మంథని

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని రామగిరికి మండలం నాగేపల్లి గ్రామం లో గంజాయి తరలిస్తుండగా పట్టుబడిన నలుగురు వ్యక్తులు, వారినుండి, మూడున్నర కిలోల గంజాయి, ఒక బైక్ , నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్న రామగిరి పోలీసులు. వాటి విలువ సుమారు 87500/- రూపాయలు ఉంటుందని తెలిపారు. నిందితుల వివరాలు నాగ పల్లి గ్రామానికి చెందిన మల్యాల మణిప్రసాద్, ముగ్దుమ్ పురం గ్రామం, మండలం%డ%,జిల్లా

కరీంనగర్ కు చెందిన బుర్ర వంశీ కృష్ణ , పప్పు అనిల్ , సిరిసిల్ల శివ సాయి ల పై కేసు నమోదు చేసి, కోర్టుకు తరలించామని మంథని సిఐ ఎన్ .వెంకటేశ్వర్లు తెలిపారు.

గంజాయికి తాగడానికి బానిస లయి, గంజాయి కొనడానికి, జల్సాలకి ,డబ్బు లు సరిపోకపోవడంతో ఎలాగైనా తొందరగా సులభంగా ఎక్కువ డబ్బులు సంపాదించాలని, గంజాయి అమ్మడం వల్ల ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చని, అ డబ్బులతో వారి జల్సాలు తీర్చుకోవచ్చని ,భద్రాచలం ఏరియాలో తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి చుట్టుపక్కల గ్రామాలలో రహస్యంగా గంజాయి తాగుడుకు అలవాటు పడిన వ్యక్తులకు ఎక్కువ డబ్బులకు అమ్మడం చేస్తున్నారని ,గంజాయి అలవాటులేని యువతకు వీరు దుర్బుద్ధితో ఈ దుర్వ్యసనాన్ని అలవాటు చేసి డబ్బులు సంపాదించాలని పథకం వేసినారని అన్నారు. ఎవరైనా గంజాయి అమ్మడం కానీ, త్రాగడం కానీ చేస్తే అది నేరమని,



రామగుండం పోలీస్ కమిషనర్

ఎం . శ్రీనివాస్ ఉతర్వుల మేరకు గంజాయి అమ్మడం, త్రాగడం చేసేవారి పైన ప్రత్యేక ద్రుష్టిసారించడం జరుగుతున్నదని, గత నెల రోజులలో మంథని పోలీస్ స్టేషన్ పరిధిలో 1కిలో 70 గ్రాములు స్వాదీనపరుచుకుని ఇద్దరు వ్యక్తులను ,ముత్తారం పోలీస్ స్టేషన్ పరిధిలో నలుగురు వ్యక్తులనుండి గంజాయి స్వాదీనపరుచుకుని వారిపై కేసులు నమోదు చేసినామని తెలిపారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే వారిపై తప్పకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని గోదావరిఖని ఏసిపి ఎం రమేష్ అన్నారు.

# బడుగు బలహీన వర్గాల పార్టీ తెలుగుదేశం పార్టీ

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు తెలుగుదేశం పార్టీ గ్రామ గ్రామాన జెండాఆవిష్కరించడం జరుగుతున్నది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి బడుగు లక్ష్మయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బీసీల బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం పాటుపడినటువంటి పార్టీ ఆనాడు అన్న ఎన్టీఆర్ స్థాపించినటువంటి ఈ పార్టీ పేదలకు పట్టెడన్నం పెట్టాలన్న ఉద్దేశంతోనే పేద ప్రజల కోసమే పుట్టినటువంటి పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఆయన కొనియాడారు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను నిలబెట్టడం కొరకై ఇప్పటినుండే సంసిద్ధం కావాలని అన్నారు జెండా ఆవిష్కరణ అనంతరం గ్రామ శాఖలను కూడా నియమించడం జరిగింది


జై కేసారం గ్రామ శాఖ అధ్యక్షునిగా గుర్రం కృష్ణ నేలపట్ల గ్రామ శాఖ అధ్యక్షునిగా గుర్రం నరసింహ గౌరవ అధ్యక్షునిగా పాలమాకుల పెంటయ్య కార్యదర్శిగా చిన్నం కృష్ణ

కుంట్ల గూడెం గ్రామ అధ్యక్షునిగా కందగట్ల మురళీధర్ మందుల గూడెం గ్రామ అధ్యక్షునిగా కందగట్ల హరి కిషన్ స్వాములవారి లింగోటం గ్రామ అధ్యక్షునిగా ఆకుల శంకరయ్య గారిని నియమించడం జరిగింది కార్యక్రమంలో పాల్గొన్నవారు చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేశం గౌడ్ నల్ల పర్వతాలు యాదవ్ పాశం రఘుపతి



పోలోజ్ గోవిందా చారి సుంకరి జంగయ్య గౌడ్ చెరుకు అశోక్ గౌడ్, తడక కోటేశ్వర్ యాట వెంకటేశం గుర్రం నరసింహ గోగినేని కృష్ణ తేజ కుమ్మర్ల సంజయ్ ఢిల్లీ కలమ్మ బాలగోని లక్ష్మయ్య గంగాపురం వెంకటేశం కోడం రాములు పల్లె చంద్రయ్య భోగయ్య తదితరులు పాల్గొన్నారు ఇట్లు వర్కాల వెంకటేశం గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి 9550450256

## సమాచార హక్కు చట్టం -2005 నిబంధనలు పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలి




/దబ్బటి శేఖర్ ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

సమాచార హక్కు రక్షణ చట్టం -2005 యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దబ్బటి శేఖర్ మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపాలిటీ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డుపై సహాయ సమాచార అధికారి, అప్పిలేటు అధికారి పేర్లు రాయకుండా చూసి చూడనట్టు , చట్టాలను పాటించకుండా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది శ్రీకాంత్ ను మున్సిపల్ కమిషనర్ నెంబర్ చెప్పమని అడిగితే మా దగ్గర లేదని ఇలా సమాధానం చెబుతున్నారు. ఎందుకు ఉద్యోగం చేస్తున్నారో అర్థం కావట్లేదు. సామాన్య వ్యక్తి మున్సిపల్ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం కోసం వస్తే ఎలా స్పందిస్తున్నారు అర్థం కావడం లేదు జిల్లా కలెక్టర్ స్పందించి అధికారులు , సిబ్బందిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేస్తున్నాను

## విద్యను వ్యాపారం చేయొద్దు

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:



కాంగ్రెస్ ప్రభుత్వం లో విద్యను వ్యాపారం చేస్తూ, తెలంగాణలో విద్యాశాఖ మంత్రిని ఏర్పాటు చేయకపోవడం.మండలంలోని ప్రతి ప్రైవేట్ పాఠశాలను తనిఖీ చేయాలని ఆదేశాలు ఉన్నప్పటికీ, మామూళ్లకు కక్కుర్తి పడిన విద్యాధికారులు.రాష్ట్రంలో ప్రైవేట్ స్కూళ్లలో ఫీజు నియంత్రణ చట్టం లేకపోవడం సిగ్గుచేటు, కొంతమంది సిబిఎస్ సిలబస్ పేరుతో దోపిడి. దీనిపై అధికారులు వెంటనే స్పందించాలని బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ డిమాండ్

ప్రైవేట్ పాఠశాలలో జరుగుతున్న అక్రమ ఫీజు వసూళ్లపై, సెంట్రల్ సిలబస్ పేరుతో ఫీజుల దోపిడీ అనే అనేక అంశాలపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విధానాలు మార్పు రావాలని మండలంలోని ప్రభుత్వ పాఠశాలల వసతులను మరియు ప్రైవేట్ పాఠశాలలను తనిఖీ లు జరపాలని అధికారులకు కోరుతూ

రాష్ట్రంలో ఇప్పటివరకు ప్రైవేట్ పాఠశాలలలో ఫీజు నియంత్రణ చట్టం తీసుకురాకపోవడం సిగ్గుచేటు అని కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో విద్యను వ్యాపారంగా చేశారని మండిపడ్డారు. దీనిపై అధికారులు వెంటనే స్పందించి ప్రైవేట్ పాఠశాల ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని లేదంటే మండలంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి దొంతుల రాజకుమార్, బిజెవైఎం జిల్లా అధికార ప్రతినిధి కైలాసకోటి గణేష్, దేవులపల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్కాలిక్ మెటల్స్ కంపెనీ యూనియన్ ఎన్నికల్లో రాముగౌడ్ ప్యానల్ గెలుపు



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ సారెగూడెం లో గల ఆల్కాలిక్ మెటల్స్ కంపెనీ లో సోమవారం జరిగిన యూనియన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కార్మిక విభాగం బీఆర్ఎస్కేవీ అభ్యర్థి కే మల్లేష్ పై ఐ ఎన్ టీ యూ సి ఎన్ తరపున అధ్యక్షుడిగా ఫోటి చేసిన ఎం.రాముగౌడ్ ఘన విజయం సాధించారు. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్,మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి కంపెనీ సలహాదారులుగా ఎన్నికయ్యారు.

ప్రధాన కార్యదర్శిగా శంకర్ తో పాటు పలువురు సభ్యులుగా రాము గౌడ్ ప్యానెల్ నుండి ఘన విజయాన్ని అందుకున్నారు.తమ విజయానికి కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి లకు కంపెనీ ఉద్యోగులకు, గ్రామ పెద్దలందరికీ ఎం.రాము గౌడ్ ధన్యవాదాలు తెలిపారు.ఘన విజయం సాధించిన రాము గౌడ్ ప్యానల్ కి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదగిరి, కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి , ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు సదానందం, గ్రామ పెద్దలు, కంపెనీ ఉద్యోగులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ భూములను రక్షించాలని ప్రజావాణిలో ఫిర్యాదు...



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపొడు ..

మండలంలోని కొప్పోలు గ్రామంలో నీ శ్రీ సీతారామచంద్రస్వామి చెందిన దేవాలయ భూములు అక్రమన గురైందని కొప్పోలు బిజెపి గ్రామ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు సర్వే నెంబర్ 214 లో 36 గుంటలు సర్వేనెంబర్ 212 లో రెండు ఎకరాల ఏడు గుంటలు మొత్తం మూడు ఎకరాల మూడు గంటలు అక్రమణం గురైందని ఎవరి ఆధీనంలో ఉన్నది కూడా తెలియదని వెంటనే అధికారులు సర్వే చేసి హద్దురాలు పాతాలని ఫిర్యాదు లో కోరారు వినతిపత్రం ఇచ్చిన వారిలో తేలుకుంట్ల రవికుమార్ ఐత రాజు నాగరాజు భైరవోని గణేష్ వెంకటేష్ వంశి తదితరులు పాల్గొన్నారు

## పారిశుధ్యం పై గ్రామ కార్యదర్శి కి వినతి పత్రం అందజేత



ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి.మంద అశోక్

బోనకల్ సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కి సమర్పించిన వినతి పత్రం.. బోనకల్ గ్రామంలో గ్రామ ప్రజలు డయేరియా వ్యాధికి గురై హాస్పిటల్ పాలవుతున్నారు. ఈ వ్యాధిని దృష్టిలో పెట్టుకొని గ్రామంలో ప్రజలు నాన్ వెజ్ తినవద్దని, ఫంక్షన్లలో నాన్ వెజ్ ఉపయోగించవద్దని టమక వేయించాలని, ఆశ కార్యకర్తలు గ్రామంలో విస్తృతంగా తిరిగి డయేరియా వ్యాధిగ్రస్తులను గుర్తించి ప్రభుత్వ హాస్పిటల్ లో చేర్పించాలని, గ్రామంలో నీళ్లు నిలువ ఉన్న చోట, మంచినీటి బావులలో బ్లీచింగ్ పిచికారి చేయాలని బోనకల్ సిపిఎం శాఖ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్ కి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో గ్రామ శాఖ కార్యదర్శి తెల్లాకుల శ్రీనివాస్, మాజీ వార్డ్ నెంబర్ ఉప్పర శ్రీను, పార్టీ నాయకులు గద్దె రామారావు ఉన్నారు.

## ఆర్టీసీ బస్సు కొరకు కలెక్టర్ కు వినతి పత్రం అందజేత



ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్

బోనకల్ మండలం గార్లపాడు గ్రామానికి ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పించాలని కలెక్టర్ కి వినతి పత్రం.

బహుజన సమాజ్ పార్టీ మధిర నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గంధం వంశీ

బోనకల్ మండలం గార్లపాడు గ్రామానికి గత సంవత్సరం నుంచి ఆర్టీసీ బస్ సౌకర్యం ఆగిపోయింది. బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారు.బోనకల్ నుండి గార్లపాడు మీదుగా ఖమ్మం పట్టణానికి పని కోసం కూలీలు ఖమ్మం వచ్చి జీవనం సాగిస్తున్నారు. అదేవిధంగా అనేకమంది విద్యార్థులు ఇంటర్, డిగ్రీ, పీజీ, ఖమ్మం పట్టణంలో చదువుకుంటున్నారు. బస్సు సౌకర్యం లేకపోతే చాలా ఇబ్బంది. పడుతున్నారు. సోమవారం గ్రీవెన్స్లో కలెక్టర్కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కనుక కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని అధికారులను కోరినారు . ఈ కార్యక్రమంలో భాగంగా బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిబుర్ర ఉపేంద్ర సాహెబ్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు చెరుకుపల్లి నాగేశ్వరరావు, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల నాగరాజు, మధిర నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గంధం వంశీ పాల్గొన్నారు.

## ఆర్కే పురం లోని ఆదిత్య భారత్ బజార్ ను ప్రారంభించిన దేప భాస్కర్ రెడ్డి



ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం

మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్ అల్కాపురి కాలనీ లిఅమర్ నూతనంగా ఏర్పాటు చేసుకున్న లిఆదిత్య భారత్ బజార్ ప్రారంభించిన లిమహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి

ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన నాయకులు లిబండి మధుసూదన్ రావు, చిలుక ఉపేందర్ రెడ్డి పున్న గణేష్ నేత, గట్ల రవీంద్ర, దుబ్బాక శేఖర్, జ్ఞానేశ్వర్ యాదవ్, శేఖర్ ముదిరాజ్, సైదులు, శ్రీధర్,శ్రవణ్, శశి యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, విప్లవ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బస్వాపూర్ వార సంత, దుకాణ సముదాయలకు వేలం



? ప్రత్యేకాధికారి, ఎంపిడివో కృష్ణయ్య
కోహెడ జూన్.24 (ప్రజా గొంతుక న్యూస్):-

కోహెడ మండలంలోని, బస్వాపూర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో.. వారసంత, దుకాణ సముదాయలకు 2024/25 సంవత్సరానికి గాను ఈ నెల 26 న బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ప్రత్యేక అధికారి, ఎంపిడివో కృష్ణయ్య, పంచాయతీ కార్యదర్శి నిహారిక తెలిపారు. వేలం పాటలో పాల్గొనేవారు వారసంత కోసం రూ.7,500, 1వ నెంబర్ షట్టర్ కోసం రూ. 17,500, 2వ నెంబర్ షట్టర్ కోసం రూ. 8,800, 3వ నెంబర్ షట్టర్ కోసం రూ. 8,800, 4వ నెంబర్ షట్టర్ కోసం రూ. 12,000 లను గ్రామ పంచాయతీ కార్యాలయంలో డిపాజిట్ చెల్లించి, వేలం పాటలో పాల్గొనాలని తెలిపారు. ఈ నెల 26న గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఉదయం 9 గంటలకు వేలం పాట ప్రారంభం అవుతుందని వెల్లడించారు. మరిన్ని వివరాలకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో సంప్రదించగలరు.

## నూతన సర్వీస్ బస్సును ప్రారంభించిన డిపో డి ఎం ధర్మ సింహ



ప్రజా గొంతుకన్యూస్ // భీమదేవరపల్లి

భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ కేంద్రంలో మోడల్ స్కూలుకు గౌరవనీయులు రాష్ట్ర మంత్రివర్యులైన పొన్నం ప్రభాకర్ ఆదేశానుసారము విద్యార్థుల కోసం మరియు కన్నారం కట్కూర్ మల్లారం వయా రసూల్ పల్లె కొత్తకొండ ముస్తఫా పూర్ గట్ల నర్సింగాపూర్ మీదుగా ముల్కనూరుకు నూతన సర్వీసును ప్రారంభించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో హనుమకొండ డిపో డి ఎంశ్రీ ధర్మసిం మరియు స్థానిక ఎస్సై మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ మరయు ఎక్స్ ఎంపీపీ అశోక్ ముఖర్జీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలుకూరి రాజు. ఆదరి రవీందర్. ఊస కోయిల ప్రకాష్. దస్తరి కిషోర్. మాచర్ల సదానందం రసూల్ పల్లె ముస్తబాపూర్ గట్ల నర్సింగాపూర్ గ్రామాల అధ్యక్షులు కార్యకర్తలు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు యువజన కాంగ్రెస్ నాయకులు గుడి కందుల రాజు ఓబుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

**పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలచందర్**

**కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):**



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల ఉమ్మడి చౌడాపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు,నోట్ బుక్స్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. బాలచందర్ చేతులమీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని జీవితంలో స్థిరపడాలని ఆశీర్వదించారు.పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చేత విద్య బోధన నిర్వహించడం జరుగుతుంది కాబట్టి విద్యార్థులు కష్టపడి ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలని అన్నారు. మీ తల్లిదండ్రులు పడిన కష్టాలను గుర్తుచేసుకొని అ బాధలు మీరు పడకుండా క్రమశిక్షణతో మెలగి, పట్టుదలతో అనుకున్న గమ్యాలను సాధించాలని పేర్కొన్నారు.అదేవిధంగా ఈ వర్షాకాలంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండి సీజనల్ వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం గోపాల్,రాజు,చందర్,హరిప్రసాద్, పాండు,మోహన్, బాలమణి, బాల్ రాజు, ఘంటసాల పెంటయ్య,బాల్య,పురుషోత్తం, రాజా,హన్య,రాము విద్యార్థులు ఉన్నారు.

### ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాలి..

# శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న డిప్యూటీ సీఎం





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- ప్రపంచంలో తెలుగువారు ఎక్కడ ఉన్నా వారి అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని, శ్రీశైల మల్లికార్జున, భ్రమరాంబిక అమ్మవారి ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరుకున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు.సోమవారం ఆయన కుటుంబ సభ్యులతో పాటు మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, రాజేష్, మేఘా రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎన్నం శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి శ్రీశైల మల్లికార్జున దర్శనం చేసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఇరు రాష్ట్రాల ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి, ఋతుపవనాలు బలంగా వీచాలని, పంటలు సమృద్ధిగా పండాలని ఆ దేవుడిని ప్రార్థించానని ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క తెలిపారు.కరువు కాటకాలు అనేవి లేకుండా అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని, ప్రపంచంలో తెలుగువారు ఎక్కడ ఉన్నా ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఋతుపవనాలు రాకముందే శ్రీశైలం హైడల్ ప్రాజెక్టును సమీక్షించి తద్వారా పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తికి కావాల్సిన చర్యలు చేపట్టడమే తన పర్యటన ఉద్దేశమన్నారు. నాటి కాంగ్రెస్ పెద్దలు ముందుచూపుతో నిర్మించిన బహుళార్థక సార్ధక ప్రాజెక్టుతో మన జీవితాల్లో వెలుగులు నిండాయన్నారు. అమర జీవులకు నివాళులు అర్పిస్తున్నామన్నారు. శ్రీశైలం హైడల్ ప్రాజెక్టు ద్వారా అత్యధిక స్థాయిలో విద్యుత్తు ఉత్పత్తికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రెప్పపాటు కూడా కరెంటు కోతలు లేవు, 2029-30 వరకు కావలసిన విద్యుత్తు తెలంగాణ రాష్ట్రంలో అందుబాటులో ఉందని ఆయన తెలిపారు.

ఎమ్మెల్యే వంశీ కృష్ణ కు మంత్రి పదవి ఇవ్వాలి

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు ప్లేకార్డ్ ల తొ విన్నవించినా ఎన్.ఎస్.యూ.ఐ,యూత్ కాంగ్రెస్ నేతలు సోమవారం శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామీ దేవాలయంకు వెళుతున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని మన్ననూర్ లింగమయ్య స్వామీ దేవాలయం వద్ద యూత్ కాంగ్రెస్, ఎన్.ఎస్.యూ.ఐ,నేతలు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలి అని ప్లే కార్డులతో విన్నవించు కోవడం జరిగింది. గాంధీ కుటుంబానికి విధేయుడు,గత 35 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం,కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా అహర్నిశలు శ్రమించరు అని త్వరలో జరిగే కేబినెట్లో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీ కృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ వి.చత్రు నాయక్, రాష్ట్ర కార్యదర్శి కుంద మల్లికార్జున్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాశన్న యాదవ్, గంగపూర్ రాజేందర్, అంతటి మల్లేష్, ఎన్.ఎస్.యూ.ఐ జిల్లా అధ్యక్షులు రామవత్ సంతోష్,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాశరథి పవన్, నాయకులు హనుమంతు నాయక్,జబ్బు వెంకట్,నరసింహ,షాబుద్దిన్,రఫీ,ఖాదర్, గుద్దాటి బాలరాజ్,దేవేందర్, శివ,శేఖర్ గౌడ్,వెంకటేష్, రంజిత్,మధు, సాయి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ సొల్యూషన్స్ షాప్ ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల పట్టణ కేంద్రంలోని పైలాన్ పార్క్ పక్కన ఆల్ సొల్యూషన్స్ సీసీ కెమర్స్ అవేలెబుల్ షాప్ ని నూతనంగా ఏర్పాటు చేయడం జరిగినది. దీనికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొని వారి చేతుల మీదుగా షాపుని ప్రారంభించడం జరిగినది.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, కౌన్సిలర్ ఎండి బాబా షరీఫ్, గోపగోని లక్ష్మణ్, చింతల మహిపాల్ రెడ్డి, ఎండి జాఫర్, ఇబ్రహీం, జావిద్, మసూద్, రహీం భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు రాజకీయాలు ఆపి అభివృద్ధిపై దృష్టి పెట్టండి

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:



ఎర్రబెల్లి సంపత్ రావు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు

అధికారం ఉన్న కాంగ్రెస్ పార్టీ, ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బిఆర్ఎస్ పార్టీలకు చెందిన హుజురాబాద్ నియోజక వర్గ నాయకులు గత 20 రోజులుగా ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారు తప్ప ప్రజా సమస్యలను పట్టించుకోవడంలేదని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు దుయ్యబట్టారు. హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి అయినా పొన్నం ప్రభాకర్ పై రామగుండం నుండి తరలిస్తున్న ఫ్లైయాష్ లో లక్షలాది రూపాయలు తీసుకున్నాడని గత 20 రోజులుగా ఆరోపణ చేసినప్పటికీ నేటి వరకు పొన్నం ప్రభాకర్ గారు స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తుందని సంపత్ రావు అన్నారు. పొన్నం ప్రభాకర్ కు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి నాయకులు కౌశిక్ రెడ్డి అసత్యపు ఆరోపణల తో చిల్లర రాజకీయాలు చేస్తున్నాడని, ఆధారాలు ఉంటే చూపించాలని డిమాండ్ చేసినప్పటికీ కౌశిక్ రెడ్డి చూపిస్త లేడని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారని, అలాంటప్పుడు కౌశిక్ రెడ్డి వద్ద ఆధారాలు ఉంటే చూపించకపోవడం కరెక్ట్ కాదని అన్నారు. కౌశిక్ రెడ్డి వద్ద ఆధారాలు ఉంటే వెంటనే బహిర్గతం చేయాలని సంపత్ రావు డిమాండ్ చేశారు. రెండు పార్టీల నాయకులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను పట్టించుకోకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. వెంటనే ఫ్లైయాష్ తరలింపులో వున్న వాస్తవ విషయాలు ప్రజలకు తెలియాలని అన్నారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకులు రాజకీయాలు మాని ప్రజా సమస్యలను పట్టించుకోవాలని సంపత్ రావు సూచించారు. లేనట్లయితే రాబోయే రోజుల్లో రెండు పార్టీలకు హుజురాబాద్ ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని సంపత్ రావు ఒక పత్రిక ప్రకటన హెచ్చరించారు.

## నిరుద్యోగ యువతకోసం పోరాటం చేస్తున్నబీజేవైఎం నాయకులను అడ్డుకోవడం సిగ్గుచేటు?

బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ళ మహేందర్

లిజాబ్ క్యాలెండర్ ను వెంటనే విడుదల చేయాలి.

25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాలిలి

బీజేవైఎం నాయకులు మేకల ఆనంద్

రాజేంద్ర నగర్ /జూన్ 24/ప్రజా గొంతుక





విద్యార్థి నిరుద్యోగ సమస్యలపై టీజిపిఎస్సి ముందు ధర్నా సందర్భంగా బీజేవైఎం నాయాకులపై ప్రభుత్వ చేసిన దాడులను వ్యతిరేకిస్తూ సోమవారం ఉదయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహన కార్యక్రమం బీజేవైఎం అధ్యక్షులు వంశీ యాదవ్,బుక్క ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు సేవెళ్ళ మహేందర్ పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగుల కోసం పోరాటం చేస్తున్న బీజేవైఎం నాయకులు పైన దాడులను ఖండించడం జరిగింది. ఎన్నికల్లో కాంగ్రెస్ మరియు రేవంత్ రెడ్డి ఏవైతే హామీలు ఇచ్చారో ఆ హామీలను తక్షణమే నెరవేర్చాలని 1%-%లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఇదే స్థాయిలో ఉద్యమాలను నిర్వహిస్తామని పేర్కొనడం జరిగింది. గత భారాస ప్రభుత్వం నిరుద్యోగ యువతకు చేసిందేమీ లేదు అదే ధోరణితో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి కొనసాగిస్తునారు అన్ని దీనికి ప్రాయశ్చిత్తంగా తెలంగాణ ప్రజలు త్వరలో బుద్ధి చెప్తారని ఈ సందర్భంగా పేర్కొనడం జరిగింది. బీజేవైఎం డిమాండ్స1. గ్రూప్ వన్ ప్రిలిమ్స్ లో 1:100 ప్రకారం క్వాలిఫై చేయాలి.

2.గ్రూప్ 2 గ్రూప్ 3 నోటిఫికేషన్లలో అదనంగా పోస్టులను పెంచాలి.

3. 25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాలి

.4. జాబ్ క్యాలెండర్ ను వెంటనే విడుదల చేయాలి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి డిమాండ్ చేసినబీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ళ మహేందర్.

# ఘనంగా1998, 1999 బ్యాచ్ పూర్వ ఆత్మీయ సమ్మేళనం

రాజేంద్రనగర్ జులై 24 ప్రజా గొంతుక

శంషాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 1998-1999 పదవ తరగతి చదివిన విద్యార్థినీ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. పూర్వ విద్యార్థులు దాదాపు 25 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను, జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని సంతోషంగా గడిపారు. ఇక్కడ చదివిన విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి దేశ, విదేశాల్లో అత్యున్నత స్థానాల్లో స్థిరపడ్డారు.నాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన చదువు చెప్పిన గురువులను జిల్లా పరిషత్ ఉన్నత పాటశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయికా..బిమిత్రులతో ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకొని ఆలింగనం చేసుకుని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నా పూర్వ విద్యార్థులు...

ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. ప్రస్తుతం వారు స్థిరపడ్డ రంగాలు, అనుభవాలను మిత్రులతో పంచుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకొని ఆలింగనం చేసుకుని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పూర్వ విద్యార్థులందరూ ఒకేచోట చేరవడంతో సందడి నెలకొని ముఖాల్లో వెలుగులు నిండాయి. ఇక నుంచి టచ్లో ఉండాలంటూ ఫోన్ నంబర్లు తీసుకోవడంతో పాటు మధుర జ్ఞాపకాలను తమ సెల్ఫోన్లలో బంధించుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ గత 25 సంవత్సరాల క్రితం తాము పదో తరగతి వరకు ఈ పాఠశాలలో చదివామని అప్పటి మధుర స్మృతులు, తీపి సంఘటనలు గుర్తుకు వస్తున్నాయని, వాటిని నెమరు వేసుకొని ఆనందిస్తున్నామని ఆ కలయిక తమకు గర్వకారణంగా ఉందని వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం నిర్వహించడం తమకెంతో ఆనందాన్ని ఇచ్చిందని,ఈనాటి కలయిక మరపురానిదని వారు పేర్కొన్నారు. విద్యా బోధన చేసిన గురువులకు భక్తితో ఈ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ



కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. 25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను పూర్వవిద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జానకి రామ్, మహేందర్ గౌడ్, రంజిత్ గౌడ్, ఎస్ రాజు, విజయ్ గౌడ్, ఎమ్మా పాండు, సురేందర్, సుదర్శన్ గౌడ్, జగన్ ,ఏ రాజు గౌడ్, నాగరాజు, శ్రీశైలం, నరసింహ, మహేష్, ప్రసాద్, రాఘవేందర్, హరినాథ్, సత్యనారాయణ, శ్రీకాంత్, ప్రవీణ్, మల్లేష్, సత్యం, శ్రీపతి రెడ్డి, శంకర్,శ్రీదేవి, కవిత, మనోహర, రత్న, మంజుల, జ్యోతి, రాజకుమారి, సుహాసిని, సుజాత, సరిత, సుమలత,తదితరులు పాల్గొన్నారు...

# విద్యార్థులు సరే .మరి ఉపాధ్యాయులు ఎక్కడ





మద్యాహ్నం మైన తెరుచుకోని ప్రభుత్వ పాఠశాల

ఉపాధ్యాయుల కొరకు ఎదురుచూస్తున్న విద్యార్థులు

అభం శుభం తెలియని పాఠశాల విద్యార్థుల జీవితాలతో చేలగాటమా

విద్యా హక్కు చట్టాన్ని గాలికొదిలేసిన విద్యాశాఖ అధికారులు.

గాలిలో కలిసిపోతున్న విద్యార్థుల ప్రాథమిక విద్య

ప్రజా గొంతుక ప్రతినిధి /డిండి:

డిండి మండలం నగర దుబ్బతండా గ్రామ పంచాయతీలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు నీలి నీడలు కమ్ముకున్నాయని స్పష్టంగా చెప్పవచ్చు.

వివరాలలోకి వెళ్ళితే మండల పరిధిలోని నగర దుబ్బ తండా గ్రామ పంచాయతీలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆ పాఠశాలలో చదువుకోవాలనే తపనతో ఆర్థిక స్తోమతలేని తండా గిరిజనులు వారి పిల్లలను ఎంతో ప్రయోజకులను చేయాలని ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తే కనీసం విద్యా బుద్ధులు నేర్పించే ఉపాధ్యాయులే కరువయ్యారని చెప్పవచ్చు.అదే కాస్త నిజమైందని కూడా చెప్పవచ్చు.సోమవారం మధ్యాహ్నం 12 గంటల వరకు కూడా పాఠశాలకు తాళాలు తెరువకుండా విద్యార్థులు ఆరుబయట ఆటలాడుతూ ప్రజా గొంతుక కంటికి చిక్కారు.అనంతరం పాఠశాలకు వెళ్లి విద్యార్థులను అడగ మా పాఠశాలకు ఉపాధ్యాయులు సమయానికి రారని ఒక రోజు వచ్చి మరుసటి రోజు గైర్హాజరు అవుతున్నట్లు తెలిపారు.ఇద్దరు ఉపాధ్యాయులో ఒక్కరు ఒక రోజు ఇంకొక్కరు మరుసటి రోజు వంతుల వారిగా వచ్చి వెళుతూ కనీసం సాయంత్రం పాఠశాలను కూడా నడుపకుండా 2లేదా 3గంటలకే నాకు మీటింగ్ ఉందని సాకులు చెప్పేసి మద్యాహ్నం భోజన కార్మికురాలికి బాధ్యతలను అప్పగించి వెళుతున్నట్లు విద్యార్థులతో పాటు స్థానికులు కూడా తెలిపారు.

దీనిపై మండల విద్యా అధికారి సామ్యా నాయక్ ను చారవాణిలో వివరణ కోరగా నాకు ఎలాంటి సంబంధం లేదని కాంప్లెక్స్ ప్రదానోపాధ్యాయుని బాధ్యత అని దాట వేసే ప్రయత్నం చేశారు.ఇప్పటికైనా పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడకుండా నాణ్యమైన విద్యను అందించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# నేతకాని కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేత.

తెలంగాణ నేతకాని సంఘం జేఏసీ నాయకులు జాడి ఈశ్వర్ నేతకాని.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి//వెంకటాపురం

ములుగు జిల్లా వెంకటాపురం మండలం లోని ఏజెన్సీ లో నేతకాని కి గిరిజనులతో సమాన హక్కులు కల్పించాలనీ కోరుతూ మరో దరఖాస్తు అందేజేసిన నేతకాని సంఘం జేఏసీ నాయకులు జాడి ఈశ్వర్ నేతకాని.

వెంకటాపురం: జూన్,24, సోమవారం: నేతకాని కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ఏజెన్సీ ప్రాంతం లో నివసిస్తున్న నేతకాని కులస్తులకు గిరిజనులతో సమాన హక్కులు కల్పించాలని కోరుతూ తెలంగాణ నేతకాని సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుల సంఘం ప్రజా జేఏసీ నాయకులు జాడి ఈశ్వర్ నేతకాని ములుగు జిల్లా కలెక్టరేట్ లో సోమవారం నాడు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని, జిల్లా కలెక్టర్ గారికి దరఖాస్తులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో 20 లక్షలకు పై చిలుకు ఉన్న మా కులస్తులను రాష్ట్ర , కేంద్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మా కులస్తులు అభివృద్ధికి నోచుకోవడం లేదని, దరిద్ర రేఖకు దిగువన ఉన్నారని, ఇన్ని సంవత్సరాల స్వాతంత్ర్య భారతం లో ప్రభుత్వ సంక్షేమాలు మాకు అందని ద్రాక్షలా మరాయాని, అందుకే మా కులానికి ప్రత్యేక నేతకాని కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఏజెన్సీ ప్రాంతాల్లో రాజుల పరిపాలన, బ్రిటిష్ పరిపాలన కంటే



ముందు నుండి ఇదే ప్రాంతం లో పుట్టి, పెరిగి , ఇదే మట్టిలో కాలం చేస్తున్నామని, కానీ ఇప్పుడున్న ఏజెన్సీ చట్టాల వలన మా కులస్తులకు చదువుకున్న, ఉద్యోగ అవకాశాలు తక్కువ, వ్యవసాయం చేద్దామంటే భూమి లేదు, ఉన్న గింతంత భూమికి దిక్కు లేదు, హక్కు పత్రాలు లేవని, ప్రభుత్వం మా కులస్తులను నిర్లక్ష్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిటిష్ కాలం లో మా కులస్తులను బ్రిటిష్ వాళ్ళు కొండ గిరిజనులను గుర్తించారని, భారత రాజ్యాంగ లో అది పొందుపరచక పోవడం వలన, ఏజెన్సీ చట్టాలు మాకు వర్తించక , ఈ ప్రాంతం లో చస్తూ బ్రతుకుతున్నామని , ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న మా కులస్తులకు గిరిజనులతో సమాన హక్కులు కల్పించేలా జీవో విడుదల చేసి, అమలు చేయాలని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు , మా నేతకాని కులానికి సరైన న్యాయం చేయని పక్షంలో అసెంబ్లిని ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## లోతుకుంట మోడల్ స్కూల్లో విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎస్సై డి మహేందర్



వలిగొండ జూన్ 24 ప్రజా గొంతుక.ప్రతినిధి

వలిగొండ మండలంలోని లోతుకుంట గ్రామంలో మోడల్ స్కూల్లో సోమవారం రాచకొండ కమిషనర్ ఆదేశాల మేరకు వలిగొండ. ఎస్ ఐ. డి మహేందర్ విద్యార్థులకు డ్రగ్స్ సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు సైబర్ నేరాలు ఈవ్ టీజింగ్. డ్రగ్స్.వల్ల కలిగే నష్టాలపై ఎస్సై మహేందర్ మాట్లాడుతూ. విద్యార్థి దశ నుండి. అవగాహన కలిగి ఉండాలని అన్నారు అపరిచిత వ్యక్తులతో మాట్లాడవద్దని ఫోన్లో ఆన్లైన్ గేమ్స్ వాడొద్దని అన్నారు చిన్ననాటి నుండి ఉన్నత లక్షణాలను ఎంచుకోవాలన్నారు. డ్రగ్స్ సైబర్ నేరాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ టీచర్స్ విద్యార్థులు పాల్గొన్నారు

## భూ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణిలో దరఖాస్తు



ప్రజా గొంతుక ప్రతినిధి/ డిండి:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ప్రజా వాణి సమస్యలపై సోమవారం డిండి మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది అందులో భాగంగా గుండ్లపల్లి గ్రామ భూ సమస్యలపై పరిష్కరించాలని రైతులు ప్రజావాణిలో దరఖాస్తు ఇవ్వడం జరిగింది,రైతులు నల్లగంతుల రవి ,ఎడమ ఎల్లయ్య వావిల సల్లయ్య, లట్టుపల్లి శివ, వంగల ప్రవీణ్ రెడ్డి, శ్రీరాములు, రాము, ఎండి అబ్దుల్, లింగమ్మ, రమేష్, సైదులు తదితర రైతులు, పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య

ప్రజా గొంతుక న్యూస్/ హుందానాబాద్

సుల్తానాబాద్, మండలంలోని పూసాల గ్రామానికి చెందిన వివాహిత మహిళ పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం పూసాల గ్రామానికి చెందిన దాసరి రమ( 33) ను 15 సంవత్సరాల క్రితం గొల్లపల్లి గ్రామానికి చెందిన దాసరి శ్రీశైలం కు ఇచ్చి వివాహం జరిపించాలని కట్న కానుకల తో పాటు ఆటో ఇచ్చారని కొంతకాలం కాపురం అనంతరం తిరిగి 5 లక్షల రూపాయలు అదనంగా కట్నం తీసుకురావాలని రమను శారీరకంగా మానసికంగా హింసించడంతో మనస్థాపం చెందిన రమ పూసలకు రాగా పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ నిర్వహించి సర్ది చెప్పిన భర్త శ్రీశైలం, అత్త దాసరి కొమరమ్మ ,తోడికోడలు దాసరి లక్ష్మి రమ ను హింసిస్తూ నాన్న బూతులు తిడుతూ మరో వ్యక్తితో అక్రమ సంబంధం ఉందంటూ చేతులతో దాడి చేసి నువ్వు బ్రతకడం దండగ అని వేధించారని దీంతో మనస్థాపానికి గురైన రామ ఆదివారం పురుగుల మందు సేవించి ఆత్మహత్యయత్నానికి పాల్పడగా గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ తరలించడంతో డాక్టర్ల సూచన మేరకు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు తెలిపారు మృదురాలి కూతురు కొడుకు ఉన్నారు. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

## భార్య భర్తలి ఇద్దరికీ క్యాన్సర్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి // చర్ల //



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం గాంధీనగరం గ్రామానికి చెందిన కోడి రెక్కల. బాబురావు, భార్య పద్మ వీరిద్దరికీ క్యాన్సర్ వచ్చింది. ఒకరికి బ్రెస్ట్ క్యాన్సర్, మరొకరికి పెద్ద పేగు క్యాన్సర్ వృత్తిరీత్యా బాబురావు కూలి పని వీరికి నలుగురు అమ్మాయిలు అందరికీ పెళ్లిళ్లు కూడా చేశాడు అంతా అయిపోయింది అనుకునే టైంలోనే వీరికి క్యాన్సర్ అనే మహమ్మారి సోకింది వెంటనే భార్య భర్తలు ఇద్దరూ ఏం చేయాలో అర్థం కాని పరిస్థితిలో ఉండిపోయారు. ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో మీకోసం మేమున్నాం సంస్థను ఆశ్రయించగా దాతల సహకారంతో 15 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సంస్థ కార్యదర్శి ముమ్మినేని. అరవింద్ చేతుల మీదుగా పద్మకు అందజేయడం జరిగింది కష్టకాలంలో ఉన్న పేద కుటుంబాలను ఆదుకోవడానికి మీకోసం మేమున్నాం సంస్థ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని దాతలు మరింత విరివిగా ముందుకొచ్చి పేదలకు అండగా ఉండాలని చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దొడ్డ. ప్రభుదాస్, పొనగంటి. కృష్ణ, దొడ్డి. సూరిబాబు, మండలోజు. చారి, ప్రతాప్. తోటపల్లి. మాధవరావు, కొమరవరపు. రవి,గూబ. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాగొంతుక న్యూస్ //భీమదేవరపల్లి



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ సబ్ స్టేషన్ పరిధిలో నేడు ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ లక్ష్మణ్ నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేషనల్ హైవే పనుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, ఈ మేరకు విద్యుత్ వినియోగదారులు, విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

## నెంబర్ ప్లేట్లు లేని 30 వాహనాలు పట్టివేత





వాహనాల తనిఖీలు బయటపడిన 30 నెంబర్ ప్లేట్ లేని వాహనాలు

ప్రజా గొంతుక జూన్ 24 డివిజన్ ప్రతినిధి సి రాందాస్ వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండదేవరకొండ సిఐ నరసింహులు నెంబర్ ప్లేట్లు లేని 30 ద్విచక్ర వాహనాలను సోమవారం మీనాక్షి చౌరస్తా వద్ద దేవరకొండ సిఐ నరసింహులు ఎస్సై సైదులు ఆధ్వర్యంలో పట్టుకున్నారు .ఈ సందర్భంగా సిఐ నరసింహులు మాట్లాడుతూ నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు నడపరాదని వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురవుతే నెంబర్ ప్లేట్లు లేని వాహనాలను గుర్తించలేమని ఆయన తెలిపారు. వాహన రిజిస్ట్రేషన్ తో పాటు నెంబర్ తప్పనిసరిగా వాహనాలకు ఉండాలని ఆయన తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని వాహనాలు నెంబర్ ప్లేట్లు లేనట్లయితే నెంబర్ ప్లేట్లు తీసుకొని వాహనాలను తీసుకెళ్లాలని ఆయన తెలిపారు.లేని ఎడల వాహనాలను సీజ్ చేసి కోర్టు ద్వారా అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటయ్య పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## గోలిగూడెంలో సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం

వలిగొండ జూన్ 24 ప్రజా గొంతుక ప్రతినిధి



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామం మధిర గోలిగూడెంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఒకే దఫాలో రెండు లక్షల రుణమాఫీ చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తూ రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రైతులు తమకు ఎంతో లబ్ధి చేరుతుందని రేవంత్ రెడ్డికి జేజేలు పలికారు. ఈ కార్యక్రమంలో గోలిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు కంచి రాములు, కాసర్ల నరసింహారెడ్డి, కొంతం తిరుమల్ రెడ్డి, కొంతం వెంకట్ రెడ్డి, పడమటి బుచ్చిరెడ్డి, మన్నెం రామ్ రెడ్డి, మన్నెం యాదిరెడ్డి కాసర్ల లక్ష్మారెడ్డి, కంచి సత్తయ్య, రామిడి రామచంద్రారెడ్డి, కొమురెల్లి జ్యోతి, మన్నెం పుష్పమ్మ, కంచి పెంటమ్మ, కాసర్ల రాములమ్మ, కాసర్ల కలమ్మ, కంచి అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామ ఉన్నత పాఠశాలలో 1995-96 పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

కరిగిపోయింది కమ్మని బాల్యంతిరిగి రాదుగా ఆ కల్మషం లేని స్నేహం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిధిలోగల సత్యనారాయణపురం గ్రామంలో ఉన్న శ్రీ సీతారామ ఉన్నత పాఠశాలలో 1995-96 సంవత్సరంలో చదివిన మిత్రుల.అపూర్వ జ్ఞాపకాల పందిరి వేడుకను ఆదివారం నిర్వహించారు. ఇప్పటికి 28 వసంతములు గడిచింది. ఈ కార్యక్రమంలో ఇక్కడ చదివి ఇతర దేశాలలో,వివిధ రాష్ట్రాలలో స్థిరపడిన 47 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఇదే రోజు కర్ణాటక చెందిన మిత్రురాలి పుట్టినరోజు కావడం విశేషం. మిత్రురాలి కి గ్రూపు సభ్యులంతా కేక్ కట్ చేయించారు.అనంతరం కరిగి పోయింది కమ్మని బాల్యం.తిరిగి రాదుగా ఆ కల్మషం లేని స్నేహం.కొన్ని జ్ఞాపకాలు మనస్సు లోతుల్లో .ఎప్పటికీ సజీవమే మిత్రమా.అనే జ్ఞాపకాలను ఉద్దేశించి, పాత జ్ఞాపకాలు మననం చేసుకొని ప్రతి ఒక్కరు మాట్లాడి, ఆటపాటలతో సందడి చేశారు.

## శారీ పంక్షన్ లో పాల్గొన్న కాంగ్రెస్ జిల్లా నాయకులు



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల మహిళ అధ్యక్షురాలు,ముజాహిద్ పూర్ గ్రామ మాజీ సర్పంచ్ పడేగల్ల లక్ష్మీ ఆనంద్ తమ్ముడు గ్రామ పంచాయతీ కారోబార్ యాదయ్య కూతురి శారీ ఫంక్షన్ లో ముఖ్య అతిథులుగా జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ కార్యదర్శి బోలుసని శ్రీధర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షులు కర్రే భరత్ కుమార్ పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ దేశ్ముఖ్ చంద్రభూపాల్రావు, జడ్పిటిసి సభ్యులు మూడవ రవీందర్,సీనియర్ నాయకులు మహమూద్ అలీ,గుండా బాల కృష్ణయ్య,ఉప్పు శివకుమార్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షర్పోద్దిన్, ఉప అధ్యక్షులు వేముల రాములు, జనరల్ సెక్రటరీ భీమ్ భాస్కర్, ముసలి వెంకటేష్,చిన్న పులింగ వెంకటేష్,ఎండి మోయిన్,దాసరి అంజి,దండు బాల్రాజ్ ,ఖాకీ ఆనందం,మంగలి రమేష్,పడగల వెంకటయ్య,పడగల నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందించిన మిత్రులు



ప్రజా గొంతుక న్యూస్ గండీడ్ జూన్ 24

మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలోని వెన్న చేడు గ్రామంలోని మైసగాళ్ళగోపాల్%ా/శీ% వెంకటయ్య డిసెంబర్ 17 నాడు మరణించడం జరిగింది.2001-02 బ్యాచ్ సహా విద్యార్థులు తమకు తోచిన సహాయం 20,000 వేల రూపాయలను గోపాల్ భార్య ఎల్లమ్మకు ఇవ్వడం జరిగింది . ఈకార్యక్రమానికి దోమ వెంకటేష్. చల్ల నర్సిములు,ఎన్. చెన్నయ్య,బి.బాబు.ఎన్. శ్రీనివాసులు , ఎండి చంద్ పాష. అందరు పాల్గొని ఆర్థిక సాయం అందజేయడం జరిగింది

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి // చర్ల //

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం సత్యనారాయణపురం శ్రీ సీతారామ ఉన్నత పాఠశాలలో 1995- 96 సంవత్సరంలో విద్యన అభ్యసించిన 47 మంది విద్యార్థినీ, విద్యార్థులు అందరూ కలిసి ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. వీరంతా 28 సంవత్సరాల తర్వాత అందరూ కలిసి ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని ఎవరెవరు ఏ వృత్తిలో కొనసాగుతున్నారో ఒకరినొకరు తెలుసుకొని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు ఈ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో అందరూ కలిసిన రోజే ఇదే పాఠశాలలో విద్యనభ్యసించి కర్ణాటకలో స్థిరపడిన విద్యార్థిని పుట్టినరోజు కావడం విశేషం ఈ సందర్భంగా ఆమెకు మిత్రులందరూ కలిసి పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించారు. అనంతరం కరిగిపోయింది కమ్మని బాల్యం తిరిగి రాదుగా ఆ కల్మషం లేని జీవితమే మన స్నేహం అని అందరూ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆటపాటలతో ఆడి వేడుకను విజయవంతం చేశారు.

### కోదాడ హుజూర్ నగర్ నేరేడుచర్ల

# మున్సిపాలిటీల అభివృద్ధికి నిధులు మంజూరు

**సచివాలయం లోచైర్మన్లు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ అధికారులతో మంత్రిఉత్తమ్ సమీక్ష**

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్



హైదరాబాద్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో కోదాడ, హుజూర్నగర్ మరియు నేరేడుచర్ల మున్సిపాలిటీల చైర్మన్లు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ యొక్క అధికారులతో నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , కోదాడ ఎమ్మెల్యే ఎన్.పద్మావతి రెడ్డి తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు మున్సిపాలిటీల అభివృద్ధికి కృషి చేసే లా నిధులను కేటాయించడం జరిగింది

కోదాడ మున్సిపాలిటీ కి

కోదాడ మున్సిపాలిటీలోని పెద్ద చెరువు వద్ద మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధికి రూ 8.00 కోట్ల నిధులు విడుదల కోదాడ మున్సిపాలిటీలో టౌన్ హాల్ నిర్మాణానికి రూ 6.00 కోట్ల నిధులు విడుదల ఖమ్మం ఎక్స్ రోడ్స్ జంక్షన్ అభివృద్ధికి రూ. 50.00 లక్షలు కోదాడ మున్సిపాలిటీలోని హైదరాబాద్ రోడ్, విజయవాడ రోడ్లలో స్వాగత తోరణాల (ఆర్చిల) నిర్మాణానికి రూ 1.10 కోట్లు కోదాడ మున్సిపాలిటీలోని చెరువుకట్ట బజార్ నుండి అనంతగిరి రోడ్డు వరకు మేజర్ అవుట్ఫాల్ డ్రెయిన్ నిర్మాణానికి రూ 4.40 కోట్లు విడుదల చేయనున్నారు.కోదాడ మున్సిపాలిటీకి అదనపు ఔట్ సోర్సింగ్ శానిటరీ సిబ్బందిని మంజూరు చేయనున్నారు.

హుజూర్నగర్ మున్సిపాలిటి

హుజూర్నగర్ మున్సిపాలిటీలో ఈద్గా, శ్మశాన వాటికలు, సీసీ రోడ్ల అభివృద్ధికి రూ 3.0 కోట్లు

గోవిందపురం వద్ద బ్రిడ్జి నిర్మాణం కోసం రూ కోట్లు ధోభి ఘాట్ నిర్మాణం కోసం రూ 2.కోట్లు విడుదల చేయనున్నారు మున్సిపాలిటీకి ఒక స్వీపింగ్ మిషన్ ఇవ్వబడుతుంది.నేరేడుచర్ల మున్సిపాలిటీలో వివిధ అభివృద్ధి పనులకు రూ. 15.00 కోట్లు విడుదల చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఏ అండ్ యు డి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్ మరియు ఇతర అధికారులు పాల్గొనగా కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల్లోని 3 మున్సిపాలిటీలప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు

# మేడిపల్లి సత్యం కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి ఉత్తమ్





ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి జూన్ 21 అకాల మరణం చెందడంతో సోమవారం నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను వారి కుటుంబాన్ని పరామర్శించి స్వర్గీయులు మేడిపల్లి రూపా దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి,ఎమ్మెల్యే సత్యం,కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న జర్నలిస్ట్



ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్ //నల్గొండ జిల్లా// నాగార్జునసాగర్ నియోజకవర్గం// మదారి గూడెం//

నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల మండలం మదారి గూడెం గ్రామ వాస్తవ్యులు అయినటువంటి మొహమ్మద్ సలీం, తజియా యొక్క కుమారుడు అయినటువంటి మహమ్మద్ అర్షద్,ఎనిమిదవ పుట్టినరోజు వేడుక లో పాల్గొన్న ప్రజా గొంతుక నాగార్జునసాగర్ నియోజకవర్గ రిపోర్టర్ షేక్ షాకీర్,మరియు షేక్ అర్మాన్ మాలిక్ ,మహ్మద్ ఖుర్షిద్ ,సయ్యద్ నౌషద్,సయ్యద్ షాహిద్, మహమ్మద్ సలీం, మహమ్మద్ రసూల్, మహమ్మద్ తజియా బేగం, తదితరులు పాల్గొన్నారు

## ర్హులైన ప్రైవేట్ టీచర్లకు సింగల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని జిల్లా కలెక్టర్ కి వినతి



ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్

తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టే నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో అర్హులైన ప్రైవేట్ టీచర్లకు ఇందిరమ్మ ఇల్లు మరియు ఫణిగిరి రామస్వామి గుట్ట వద్ద సింగిల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సూర్యాపేట కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ని కలిసి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి ప్రైవేట్ టీచర్లలో కనీసం 60 శాతం మందికి ఉండటానికి ఇల్లు లేవని,చాలీసాలని జీవితాలతో జీవితం కొనసాగిస్తున్నారని ప్రైవేట్ టీచర్ల సమస్యలను తెలియజేసి సింగిల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని కోరడం జరిగిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి వెంటనే స్పందించి మన ప్రభుత్వం రాగానే ప్రైవేట్ టీచర్లకు న్యాయం చేస్తానని సానుకూలంగా స్పందించారని మీరు కూడా అర్హులైన ప్రైవేట్ టీచర్లందరికీ ఇందిరమ్మ ఇల్లు మరియు ఫణిగిరి రామస్వామి గుట్ట వద్ద ఉన్న ఇండ్లను టీచర్లకు కేటాయించాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్ కలిసి సమస్యను వివరించి వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు మన్నెం నాగరాజు,నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్, నియోజకవర్గ ప్రచార కార్యదర్శి సిహెచ్ శ్రీనివాస చారి మరియు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి :: ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్

### క్రీడ పాఠశాలలో, ప్రవేశాల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్.

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు జూన్ 24: ములుగు జిల్లాలోని క్రీడలపై ఆసక్తి ఉన్న విద్యార్థులు క్రీడ పాఠశాలలను సద్వినియోగం చేసుకొని ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ తెలిపారు.సోమవారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలల్లో 4వ తరగతి ప్రవేశానికి విద్యార్థిని, విద్యార్థుల ఎంపిక వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 27వ తేదీన జిల్లా స్థాయిలో నిర్వహించ నున్న ఎంపికకు సంబంధించి, అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా క్రీడల అధికారిని ఆదేశించారు. ఇతర వివరాలకు 9849011113 నంబర్ ను సంప్రదించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి తుల రవి, కలెక్టరేట్ పరిపాలన అధికారి అల్లం రాజ్ కుమార్, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో జ్వరాలను నియంత్రించండి:జిల్లావైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు జూన్ 24: జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశానుసారము, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయము సమావేశ మందిరంలో, జిల్లాలోని వైద్యాధికారులకు,

మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ కి, పారామెడికల్ సిబ్బందికి డాక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో, సమావేశము నిర్వహించడం జరిగింది .

ఈ సమావేశంలో పలు అంశాలపై సమీక్ష జిల్లా వైద్యా ధికారి డాక్టర్ అప్పయ్య నిర్వహించారు. ఇందులో భాగంగా, ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లలో, ఉపకేంద్ర ములలో మౌలిక సదుపాయాల లభ్యత గురించి, మానవ వనరుల గురించి,ఆరోగ్య సేవలు విస్తృతంగా అందించేందుకు కావలసిన సదుపాయాల గురించి, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు వైద్యాధికా రులు , వైద్య సిబ్బంది చే తగిన సలహాలు ,సూచనలు ఇవ్వాలని కోరారు.రాబోవు వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని ఏ ఒక్కరు కూడా జిల్లాలో వైద్య సేవలు అంద కుండా మృతి చెందారనే వార్తలు రాకుండా, ప్రజలకు వైద్యాధికారులు, వైద్య సిబ్బంది నాణ్యమైన సేవలు అందించా లని ఆదేశించారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని,హెడ్ క్వార్టర్స్ విడిచిపెట్టి వెళ్ళకూడదని, తెలిపారు.వరద ముంపు ప్రాంతాలలో క్లిష్టతరమైన గ్రామాలలోని గర్భిణీ స్త్రీలను దగ్గరలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ కు తరలించాలని కోరారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ, వైద్యాధికారులు తమ, తమ గ్రామాల ను తరచుగా ఇండ్లను సందర్శించాలని, జ్వరాలతో బాధపడుతున్న వారికి రక్త పరీక్షలు ,మలేరియా రోగ నిర్ధారణ పరీక్షలు జరపాలని, మలేరియా అని నిర్ధారణ



జరిగితే వెంటనే చికిత్స ప్రారంభించాలని, చికిత్స అనంతరము కూడా వారిని వారి కుటుంబ సభ్యులను సందర్శించాలని, వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకో వాలని,అప్పుడే జ్వరాలను మనం నియంత్రించిన వాళ్ళం అవుతామని తెలిపారు. వైద్యాధికారులు ప్రజల యొక్క ఆరోగ్యపరమైన ఇబ్బందులను తెలుసుకొని ,వాటిని నిర్ధారణ పరీక్షలు జరిపించి చికిత్సలు అందజేయాలని, గ్రామాలలోని నాయకులతో సహకారం తీసుకోవాలని కోరారు.

ఈ యొక్క కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పవన్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రణధీర్, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రా లకు చెందిన వైద్యాధికారులు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, కార్యాలయ సిబ్బంది డెమో తిరుపతయ్య , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యం మత్తులో వ్యక్తి హంగామా



ప్రజా గొంతుక న్యూస్, మంచిర్యాల్ టౌన్:

మంచిర్యాల పట్టణంలోని బెల్లంపల్లి చౌరస్తాలో సోమవారం మద్యం మత్తులో ఒక వ్యక్తి హంగామా చేశాడు. ఫుల్‌గా తాగి రోడ్డుపై పడుకొని తాను చనిపోతానని నా ఫైన వాహనాలు ఎక్కించండని ఇబ్బందులకు గురి చేశాడు. ఈ విషయం తెలుసుకున్న బ్లూ కోల్ట్ కానిస్టేబుల్ సత్యనారాయణ వెంటనే అక్కడికి చేరుకొని ఆ వ్యక్తిని అక్కడ నుండి పక్కకు తీసుకొచ్చి ట్రాఫిక్ క్రమబద్ధీకరించారు. అనంతరం అతనికి కౌన్సిలింగ్ ఇచ్చి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

# ప్రజావాణి దరఖాస్తులను అధిక ప్రాధాన్యత కల్పించి త్వరితగతిన పరిష్క రించాలి:: జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్వచ్చిన దరఖాస్తులను డిజిటలైజ్ చేయాలి.

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు జూన్ 24: ప్రజావాణి దరఖాస్తులను అధిక ప్రాధాన్య త కల్పించి త్వరితగతిన పరిష్కరించాలని, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. అధికారులను ఆదేశించారు.

సోమవారం కలేక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలు రెవిన్యూ శాఖ కు సంబంధించి నవి (20), ఉద్యోగాలకు సంబంధించినవి (04), 2 బి హెచ్ కే (01),ఇతర శాఖలకు సంబంధించినవి (20), మొత్తం (45) దరఖాస్తులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, అదనపు కలెక్టర్ సి. హెచ్.మ హేందర్ జి , ఆర్డీవో సత్యపాల్ రెడ్డి లతో కలిసి దరఖాస్తుల స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీ లించి త్వరతగతిన వాటికి పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

అర్జీ దారులకు అందరికీ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని ఎవరు అధైర్య పడకూడదని తెలిపారు.

జిల్లా పరిపాలన గ్రామస్థాయి వరకు చేరడం లో పంచాయతీ రాజ్ శాఖ కీలక పాత్ర పోషి స్తుందని, పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగులు సమన్వయంతో విధులను నిర్వర్తించాలని పేర్కొన్నారు.

గ్రామాల్లో ఉండే స్థానిక వనరులను గుర్తించాలని , మహిళలకు యువతకు జీవనోపాధి కల్పించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. వరదల నేప థ్యంలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో, జిల్లాకు రెండు బోట్స్ వచ్చాయని వాటిని వెంటనే పరీక్షించి ట్రయల్ రన్ నిర్వహించాలని అగ్నిమాపక శాఖ అధికారులను,మండలాల వారీగా



రహదారుల పరిస్థితు లపై వాటి స్థితిగతులపై నివేదిక సమర్పించాలని మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్ కుమార్, డి ఎమ్ హెచ్ ఓ అప్పయ్య, విద్యాశాఖ అధికారి పాణిని, ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లేనిన , జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయచంద్ర , సివిల్ సప్లై మేనేజర్ బి రాంపతి , మత్స్యశాఖ అధికారి శ్రీపతి, డి సి ఓ సర్దార్ సింగ్, మైనార్టీ శాఖ అధికారి ప్రేమలత, ఎల్ డి ఎం రాజ్ కుమార్, 9 మండలాల తహసీల్దారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్న మేలు కోరేది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే.....



కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కమిటీ సమావేశం

పాల్గొన్న కిసాన్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్

ప్రజా గొంతుక / బచ్చన్నపేట మండలం

గాంధీభవన్లో జరిగిన కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కమిటీ సమావేశంలో జాతీయ ఉపాధ్యక్షులు కోదండ రెడ్డి, స్టేట్ చైర్మన్ మరియు స్టేట్ బాడీ సభ్యులు జిల్లా బాడీ సభ్యులు, పాల్గొన్నారు ఈ సందర్భంగా

కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, మాట్లాడుతూ

రైతు భరోసా రాష్ట్రంలో అమలు జరిగే తీరులో ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని రైతు రుణమాఫీ కట్టుబడి పంద్రాగస్టులోపు రుణమాఫీ జరుగుతుందని కౌలు రైతులకు ఇవ్వవలసిన రైతు భరోసా విధివిధానాలను గ్రామ గ్రామీణ ప్రాంతంలో రైతులు కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓట్లు, వేశారు అన్నారు .వారి విషయాల్లో ప్రత్యేక శ్రద్ధ కోసం మన ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర మంత్రివర్గ క్యాబినెట్ సభ్యులు వివిధ శాఖలతో సమన్వయ పరుస్తూ సర్కార్ ముందుకు వెళ్తున్న తరుణంలో ఈ సమావేశం జరగడం గొప్ప విషయం. రైతులకు 365 రోజులు బ్యాంకులో రుణమాఫీ విషయంలో కొత్త రుణాలు ఇప్పించడంలో ధరణిలో జరిగే మార్పులకు భూప్రక్షాళన విషయంలో మార్పులకు రైతు భరోసా రైతు రుణమాఫీ ఆరు గ్యారెంటీ ల సైతం అమరులు ప్రభుత్వం ముందుందని మరొక్కసారి రెడీ అయింది. సిద్దిపేట జిల్లా నాయకులు పోతారెడ్డి కోదండ రెడ్డి తో కలిసి వినతిపత్రం కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ ఈ ఐదు సంవత్సరాలే కాకుండా 20 సంవత్సరాల ముందు చూపుతో పయనిస్తుంది అని ఎమ్మెల్యేలే ఆఖరి ఆకర్షితులై కాంగ్రెస్లో చేరుతున్నారని రాబోయే స్థానిక ఎన్నికల్లో వార్డు మెంబర్లు సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలు పిఎసిఎస్ డైరెక్టర్లు చైర్మన్లు కాంగ్రెస్ అత్యధికంగా గెల్చుడే ధ్యేయంగా రేవంత్ సర్కారులు నిలబెట్టే ఉద్దేశంతో పథకాల అమలులో పారదర్శకత తో పనిచేస్తున్నారని కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్ అన్నారు .భాగంగా సిద్దిపేట కిసాన్ నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి 565 బైపాస్ ఆప్షన్ 3ను రద్దు చేయాలి సి పీ యం

ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్ //నల్లగొండ జిల్లా

నల్లగొండ పట్టణంలో 565 జాతీయ రహదారి నిర్మాణంలో ప్రతిపాదించిన ఆప్షన్ 3 ని వెంటనే రద్దు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో బైపాస్ రోడ్డు బాధితులతో కలిసి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ నల్లగొండ పట్టణానికి 565 రహదారి బైపాస్ రోడ్డు మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్పోర్ట్ హైవేస్ ఆర్ అండ్ బి వారి ప్రతిపాదనలు ఒకటి, రెండు, మూడు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అన్నారు తక్కువ నష్టం జరుగుతూ ఎక్కువ ప్రయోజనాలు కలిగే ఒకటి ,రెండు ఆప్షన్ ప్రతిపాదనలను పంపకుండా పేద మధ్యతరగతి ప్రజల నివాసాల ఇండ్లు, ప్లాట్లు నష్టం జరిగే మూడవ ప్రతిపాదన పంపడం సరైనది కాదని సిపిఎం అభిప్రాయపడుతుందని అన్నారు.రిటైర్డ్ ఉద్యోగులు గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయదారులు తమ పిల్లల భవిష్యత్తు కోసం పైసా పైసా కూడా పెట్టుకుని ప్లాట్లు కొనుక్కున్న వారికి నష్టం జరిగే విధంగా ఉన్నదని అన్నారు. కొంతమంది రాజకీయ నాయకుల ప్రయోజనాలకు ఉపయోగపడే విధంగా ఉన్న మూడవ ప్రతిపాదన వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం డిమాండ్ చేస్తుందని అన్నారు. ఒకటి లేదా రెండు ఆప్షన్ల ఎంపిక చేసుకోవడం ద్వారా వ్యవసాయ భూములు మాత్రమే భూసేకరణ జరుగుతుందని దాని ద్వారా ఆ ప్రాంత భూములు ధరలు పెరిగి రైతులకు మేలు జరుగుతుందని, పారిశ్రామికంగా హొటల్స్ ,మెకానిక్ షెడ్లు, షోరూమ్స్, ఇతర స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ రావడంతో పట్టణ ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు .తక్కువ నష్టంతో ఎక్కువ ప్రయోజనాలు ఉన్నటువంటి ఆప్షన్ ఒకటి మరియు రెండును ఎంపిక చేసుకోకుండా ఆప్షన్ మూడును ఎంపిక చేసుకోవడం వలన 2780 కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. రోడ్ల విస్తరణ విషయంలో సంబంధిత ఆర్ అండ్ బి మంత్రి జోక్యం చేసుకొని ప్రజలకు ఎక్కువ నష్టం జరిగే ఆప్షన్ మూడు ప్రతిపాదనను ఉపసమరించుకొని, తక్కువ నష్టంతో ప్రజలకు ఎక్కువ మేలు జరిగే



ఒకటి లేదా రెండు ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి పంపి 565 నల్గొండ బైపాస్ రోడ్డు నిర్మాణం పనులు వెంటనే చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడల బాధితులతో కలిసి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం,పట్టణ కార్యదర్శి యం డి సలీమ్, జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, పుచ్చకాయల నర్సిరెడ్డి,జిల్లా సీనియర్ నాయకులు ఉట్కూరి నారాయణరెడ్డి, పట్టణ నాయకులు అద్దంకి నరసింహ కుంభం కృష్ణారెడ్డి, దండెంపల్లి సరోజ, గాదె నర్సింహ, సలివొజు సైదాచారి,మారగొని నగేష్,బాధితులు శేఖర్ రెడ్డి,వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పుష్పలత విజయలక్ష్మి కవిత కలమ్మ బలరాం శివ జగన్ రామకృష్ణ హరీష్ మంజుల భవాని సింగం లింగయ్య పాల్గొన్నారు

# షరతులు లేకుండా రుణమాఫీ రైతుల అందరికీ చేయాలి

బచ్చన్నపేట మండల బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఎండి ఫిరోజ్

ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం



ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రూపాయల వ్యవసాయ లోన్ తీసుకున్న ప్రతి రైతుకు రుణమాఫీ వర్తింపచేయాలని బచ్చన్నపేట మండల బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఎండి ఫిరోజ్ అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ డిసెంబర్ 9 2023 వరకు ఎలాంటి షరతులు లేకుండా, రేషన్ కార్డుకు సంబంధం లేకుండా ,పాస్బుక్ లకు సంబంధం లేకుండా, బ్యాంకులో రైతులు తీసుకున్న అన్ని రకాల వ్యవసాయ రుణాల మొత్తానికి రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని అన్నారు. వ్యవసాయ పనులు మొదలవుతున్నందున పెట్టుబడి సహాయం కింద రైతు భరోసా డబ్బులు ఎకరానికి 7500 రైతుల అకౌంట్లోకి జమ చేయాలని డిమాండ్ చేశారు.

# వద్దిరాజు రవిచంద్ర కు నామ శుభాకాంక్షలు

రాజ్యసభ లోపల బయట బాగా పోరాడారు...

భవిష్యత్ లో మరింత చైతన్యవంతమైన పాత్ర

మాజీ లోక్ సభా పక్ష నేత, మాజీ ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు ఆకాంక్ష

ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం

ఖమ్మం :రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రను బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ గా పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు నియమించడం పట్ల పార్టీ మాజీ లోక్ సభా పక్ష నేత, మాజీ ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేసి, ఆయన్ని అభినందించి, శుభా కాంక్షలు తెలియజేశారు.

కేసీఆర్ ఆశీస్సులతో ఆయన ఇటీవలే రెండో సారి రాజ్య సభకు ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం విదితమేనని, బీసీ వర్గానికి చెందిన రవిచంద్రను.. బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ ఉపనేతగా నియమించడం అభిన్సందనీయమని అన్నారు. పార్టీ ఆదేశాల మేరకు వద్దిరాజు రవిచంద్ర రాష్ట్ర విభజన సమస్యలు, రాష్ట్రానికి రావా ల్సిన నిధులు, ప్రాజెక్టులు సాధనకు గతంలో లోక్ సభ నాయకత్వంతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమించి, క్రియా శీలక పాత్ర పోషించారని నామ పేర్కొన్నారు. రాజ్యసభ సభ లోపల, బయట రాష్ట్ర సమస్య లపై విభిన్నమైన రీతిలో పోరా డిన నాయకుడని, అందుకే తాను రెండోసారి కూడా ఆయన్ని రాజ్యసభ కు పంపిం చాలని కేసీఆర్ ను కోరడం జరిగిన సంగతిని గుర్తు చేశారు. భవిష్యత్ లో వద్దిరాజు రవి చంద్ర డిప్యూటీ లీడర్ గా మరిం త చైతన్యవంతమైన పాత్ర పోషిస్తారని నామ నాగేశ్వర రావు ఆకాంక్షించారు.

## రామచంద్రయ్య మృతికి నామ సంతాపం

మణుగూరు ప్రాంతానికి చెందిన డోలు వాయిద్య జానపద కళాకారుడు , పద్మశ్రీ అవార్డు గ్రహీత సకిని రామచంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందడం పట్ల మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు వేరొక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేసి, నివాళ్ళు ర్పించారు.జానపద కళల్లో



ఆయనకు ఆయనే సాటి అని కొనియాడారు.వన దేవతల చరిత్రను ప్రజలకు వివరించడంలో ఆయన దిట్ట అని పేర్కొన్నారు. అంతరించిపోతున్న జానపద కళలను ఆయన కాపాడారని అన్నారు. ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు..వారి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని నామ నాగేశ్వరరావు కోరారు.

# ఎమ్మెల్యే కు ఘన స్వాగతం...



పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికిన బిఆర్ఎస్ నాయకులు

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి దంపతులు సోమవారం రోజున విదేశీ పర్యటన ముగించుకొని స్వదేశానికి వచ్చిన సందర్భంగా ,శంషాబాద్ ,విమానాశ్రయంలో జనగామ జిల్లా మాజీ రైతుబంధు అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి , బిఆర్ఎస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షులు బోడిగం చంద్రారెడ్డి , వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ కుమార్ రెడ్డి , బచ్చన్నపేట మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి , మాజీ జెడ్పిటిసి స్వప్న సాగర్ గౌడ్ , కట్కూర్ సర్పంచ్ మాజీ సర్పంచ్ సునీత రాజు గౌడ్ , పిఎసిఎస్ డైరెక్టర్ బాలచందర్ , కేసిరెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కాపర్తి హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే, పల్లా రాజేశ్వర్ రెడ్డి దంపతులకు ఘన స్వాగతం పలికారు.

## సుల్తానాబాద్ప్రభుత్వ కళాశాల విద్యార్థికి రాష్ట్రస్థాయి ర్యాంక్

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్



పలువురి ఆదర్శంగా నిలిచిన సుల్తానాబాద్ ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థి. సోమవారం రోజున విడుదలైన ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్ల మెంటరి పరీక్ష పలితాలల్లో సుల్తానాబాద్ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ ప్రథమ సంవత్స విద్యార్థి అమరగొండ. నవీన్ కుమార్ కు 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకును పొందాడని కళాశాల ప్రిన్స్ పాల్ ఎండి మెహరాజ్ ఒకప్రకటనల లో తెలిపారు.ప్రస్తుతం ప్రైవేట్ కలశాలల మధ్యలో ర్యాంకుల ప్రవాహం నడుస్తున్న సమయంలో వాటికి దీటుగా రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించి, లక్షల్లో ఫీజులు చెల్లిస్తూ ప్రైవేట్ కళాశాల మాయలో పడుతున్న తల్లిదండ్రులకు ప్రభుత్వ కళాశాలలు కూడా వాటికి ఏమాత్రం తక్కువ కాదని ఆలోచించేలా చేసినాడని పలువురు నవీన్ కుమార్ నుఅభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ తోపాటు, లెక్చరర్లు, సిబ్బంది, విద్యార్థులు నవీన్ కుమార్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## మధ్యాహ్నా భోజనం కార్మికులకు కనీస వేతనం రూ 25.వేలు ఇవ్వాలి




సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మల్లేష్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్నా భోజనం ఉండి పెడుతున్న కార్మికులకు కనీస వేతనం 25000 ఇవ్వాలని సిఐటియు జిల్లా నాయకులు ఎస్ మల్లేష్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆర్డిఓ కార్యాలయంలో మధ్యాహ్నా భోజన కార్మికులు ధర్నా నిర్వహించారు. సందర్భంగా ఎస్.మల్లేష్ మాట్లాడుతూ

గత 23 సంవత్సరాలుగా విద్యార్థులకు మధ్యాహ్నా భోజనం కార్మికులు వండి పెడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మధ్యాహ్నా భోజన కార్మికులకు అధికారంలోకి వస్తే నెలకు రూ.10.వేలా రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చి 8నెలలు అవుతున్న అమలు చేయడం లేదన్నారు.మధ్యాహ్నా భోజన కార్మికులు పిల్లలకు గుడ్లు , కూరగాయలు వడ్డీలకు అప్పు తెచ్చి పిల్లలకు భోజనం పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అంగన్వాడి కేంద్రాలకు ప్రభుత్వం ఏ విధంగా గుడ్లు సరఫరా చేస్తుందో అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలకు మధ్యాహ్నా భోజనానికి గుడ్లు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.సిలిండర్ సౌకర్యం లేకపోవడంతో కట్టెల పొయ్యి మీద వంట చేస్తూ కళ్ళు మసకలు వాడుతున్నాయని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం సిలిండర్లు ఇవ్వాలని మార్కెట్లో ఒక కోడిగుడ్డు రూ.7 రూపాయలకు విక్రయిస్తున్నారు. కానీ ప్రభుత్వం ఒక విద్యార్థికి రూ.4 చెల్లించడం అన్యాయమని,ఒక్కొక్క విద్యార్థికి రూ.10 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నా భోజన కార్మికులు పిచ్చమ్మ, మంగమ్మ, రాములమ్మ, సాయిలమ్మ,గోరమ్మ,అస్లీ, అలివేల,మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

మధిర రూరల్ ఎస్ఐ లక్ష్మీ భార్గవి.

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు



యువత మత్తు పదార్థాలకు గంజాయికి దూరంగా ఉండాలని మధిర రూరల్ ఎస్ఐ లక్ష్మీ భార్గవిసూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం కారణంగా యువత జీవితాలు దుర్భరమవుతున్నాయని అన్నారు. మత్తు పదార్థాలకు బానిసలై తమ జీవితాలను పాడు చేసుకుంటున్నారని అన్నారు. గంజాయిపై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు. ఇప్పటికే బృందాలుగా ఏర్పడి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు. గంజాయి రహిత గా చేయాలన్నదే తమ ధ్యేయమని అన్నారు. గంజాయికి బానిసలుగా మారి యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకొంటుందని, దాని వల్ల తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురవుతున్నారని పేర్కొన్నారు.ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లు గొప్యంగా ఉంచుతామని అన్నారు. గంజాయి రహిత మధిర కోసం కృషి చేస్తామన్నారు.

## విద్యా హక్కు చట్టం మరియు సంక్షేమ హాస్టళ్లలో సమస్యలను పరిష్కరించాలి.

ప్రజా గొంతుక ప్రతినిధి//షేక్ షాకీర్//నల్లగొండ జిల్లా//



చేకూరి గణేష్ మాదిగ యం ఆర్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్

ముదిగొండ వెంకటేశ్వర్లు యం ఆర్ పి ఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు

రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ విద్యా సంవత్సరం నుంచే విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని ఈరోజు జిల్లా రెవెన్యూ అధికారి డి.రాజ్య లక్ష్మికి కలెక్టరేట్ కార్యాలయంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.అనంతరం చేకూరి గణేష్ మాదిగ ముదిగొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం నుండే ఎస్సీ ,ఎస్టీ ,బీసీ మైనారిటీ పేద విద్యార్థులకు25 శాతం ఉచితంగా సీట్లను నల్గొండ జిల్లా పరిధిలో ఉన్న ప్రతి ప్రైవేటు పాఠశాలల్లో అమలు చేసే విధంగా తక్షణమే ప్రభుత్వం జి.ఓ జారీ చేయాలని మరియు సంక్షేమ హాస్టళ్లలో ఉన్న సమస్యలను పరిష్కరించి ప్రతి సంక్షేమ హాస్టళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించి బోధన మరియు బోధనేతర సిబ్బంది ని పూర్తి స్థాయిలో నిర్మాణం చేపట్టి అదే విధంగా అన్ని (ఎస్సీ ,ఎస్టీ ,బీసీ , మైనారిటీ ) సంక్షేమ హాస్టళ్లలో సిసి కెమెరా లను కూడా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు

ఈ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు ,మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్టల సందీప్ మాదిగ , మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షుడు నారపాక అంజి మాదిగ , బచ్చలికూరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ నగర్ సర్వే నెంబర్ 155 లో గల ప్రభుత్వ స్థలాన్ని కాపాడండి






### -కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ...

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 128 చింతల్ డివిజన్ భగత్ సింగ్ లో గల సర్వే నెంబర్ 155 లో ప్రభుత్వ స్థలము గతంలో సర్వే చేసిన ప్రకారం 3500 గజాలు దాని ప్రకారం 26 లక్షలు నిధులు నిధులు మంజూరు చేయించాము కానీ ఇప్పుడు 1200 గజాలు తక్కువ చేసి కంపౌండ్ వాల్ కడుతున్నారు. ఏ ప్రకారం కడుతున్నారు అని డిప్యూటీ కమిషనర్ ని అడిగిన కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ దానికి వారు స్కేచ్ మాప్ చూపించారు కాని దానిలో ఎలాంటి కోలుతలు లేవు రేవున్యూ వారి స్టాంప్ లేవు కానీ మీరు ఎలా కడుతున్నారు అని నిలాదీశారు.

2018 లో సర్వే చేసినప్పుడు 3500 గజాలు వుంది కానీ ఇప్పుడు సర్వే ఎలా మారింది బస్తీ ఏర్పడ్డ అప్పటినుండి ఈ స్థలం 3500 గజాలు వుంది కానీ ఇప్పుడు ఎందుకు మారుతుంది ఈ స్థలాన్ని స్కూల్ గాని హాస్పిటల్ కట్టాలని కేటాయించాము ఎట్టి పరిష్టితిలో ఆ స్థలాన్ని కాపాడుతామని అన్నారు. భగత్ సింగ్ నగర్ సీనియర్ నాయకులతో కలిసి గాజుల రామారం జీ హెచ్ ఎమ్ సీ కార్యాలయంలో ధర్నా చేసారు తక్షణమే పనులను నిలిపివేయాలి అని కోరారు.

# చెల్పూర్ హనుమాన్ సాక్షిగా ప్రమాణానికి సిద్ధమా!..

పొన్నంపై ఆరోపణలు చేస్తే సూర్యుడిపై ఉమ్మేసినట్లు..-కౌశిక్ రెడ్డికి ప్రణవ్ సవాల్

కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితెల ప్రణవ్

ప్రజాగొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్




మండల యాదగిరి, స్వర్ణోదయం ప్రతినిధి హుజురాబాద్: బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఉద్యోగాల పేరా, ఇసుక మాఫియా, రైస్ మిల్లర్ల వద్ద నుంచి డబ్బులు వసూలు చేశారని, దానికి సంబంధించిన పూర్తి ఆధారాలతో మంగళవారం ఉదయం 11 గంటలకు హుజురాబాద్ నియోజకవర్గం లోని చెల్పూర్ ఆంజనేయస్వామి వద్దకు వస్తున్నామని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కూడా డబ్బులు తీసుకోలేదని వచ్చి ప్రమాణం చేయాలని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఓడితల ప్రణవ్ సవాల్ విసిరారు.

సోమవారం హుజరాబాద్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

కౌశిక్ రెడ్డికి హుజురాబాద్ నియోజకవర్గంలో పబ్లిసిటీ కోసమే మంత్రి పొన్నం ప్రభాకర్ పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఫ్లై యాష్ స్కాంలో గతంలోనే కౌశిక్ రెడ్డికి సమాధానం చెప్పామని, ఇప్పటికైనా ఆధారాలు ఉంటే తీసుకొని రావాలని ఆయన డిమాండ్ చేశారు. ఫ్లై యాష్ రవాణాలో స్కామ్ జరిగి ఉంటే ఆధారాలు మీడియా ముందుకు తీసుకురావాలి తప్పా ఆధారాలు లేకుండా నిందలు వేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. పొన్నం ప్రభాకర్ ఉద్యమ నాయకుడని కౌశిక్ రెడ్డి ఉద్యమ ద్రోహి అని అన్నారు. ఫ్లై యాష్ విషయంలో రోడ్డు హైవే అథారిటీ వాళ్లు టెండర్ చేసి మరి రవాణా కొనసాగిస్తున్నారని అన్నారు. నిజంగా ఓవర్ లోడ్ తో వెళితే ఎన్టీపీసీ వద్దకు వెళ్లి అధికారులను నిలదీయాలి తప్పా ఏ సంబంధం లేని మంత్రిపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఒక అబద్ధాన్ని వందసార్లు చెప్పిన అబద్ధమే అవుతుంది తప్ప నిజం కాదన్నారు. కౌశిక్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ పై ఎన్ని విమర్శలు చేసిన ఆకాశం మీద ఉమ్మినట్టే అవుతుందన్నారు. ఫ్లై యాష్ విషయంలో ఎన్ టిపిసి కూడా పూర్తి ఆధారాలు ఇచ్చిందని, ఫ్లైయాష్ తరలింపు కూడా గైడ్లైన్స్ ప్రకారమే నడుస్తుందని వివరణ ఇచ్చారన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రభుత్వ అధికారులను బ్లాక్ బుక్ ఉందని బెదిరిస్తున్నారని, మొన్నటిదాకా రెడ్ బుక్ అన్నారని ఇప్పుడు బ్లాక్ బుక్ అంటున్నారని ఇక మీద పింక్ బుక్కు కూడా దగ్గర పెట్టుకోమని ఎద్దేవా చేశారు. హైదరాబాద్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి టిఆర్ఎస్ నుంచి వెళ్లిన ఎమ్మెల్యేను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ మా ఎమ్మెల్యేల చిట్టా కూడా ఉందని భవిష్యత్తులో వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అవినీతి చిట్టా ఏమైనా తెలిస్తే కౌశిక్ రెడ్డి పింక్ బుక్కులో రాసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇచ్చి చర్యలకు ఆదేశించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నిటిని ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ వస్తున్నామని ఇచ్చిన హామీలన్నీ కచ్చితంగా నెరవేర్చి తీర్చుమని ధీమా వ్యక్తం చేశారు. అందులో భాగంగా ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణంతో పాటు గ్యాస్ సబ్సిడీ ఉచిత కరెంటును అందిస్తున్నామని అన్నారు. రైతులకు మాట ఇచ్చిన ప్రకారం రెండు లక్షల రుణమాఫీ అతి త్వరలోనే చేస్తున్నామని రుణమాఫీ ఒక చరిత్ర అవుతుందని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పీసీసీ మెంబర్ పత్తి కృష్ణారెడ్డి, సొల్లు బాబు, పూదరి రేణుక శివ, వేముల పుష్పలత, కొలిపాకా శంకర్, అఫ్సర్, తవుటం రవీందర్, కొల్లూరి కిరణ్, పుల్లూరు సదానందం, గుడెపు సారంగా పాణి, సాహెబ్ హుసేన్, సుశీల, రాధ, లావణ్య, దేశిని ఐలయ్య, సోల్లు బాబు నేరేళ్ళ మహేందర్ గౌడ్ కొలిపాక శంకర్ గూడూరి స్వామి రెడ్డి తౌటం రవీందర్ పిసిసి కోఆర్డినేటర్ దేశిని ఐలయ్య హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మిడిదొడ్డి రాజు లంకదాసరి లావణ్య యేముల పుష్పలత విష్ణుదాస్ వంశీదర్ రావు పొడేటి బిక్షపతి తదితరులతో పాటు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ ఆస్ట్రో అవార్డు పొందిన శ్రవణ్ శాస్త్రి

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి




వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన శ్రవణ్ శాస్త్రికి ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్సలెన్స్ అవార్డు తోపాటు సత్కరించారు

వేద జ్యోతిషంలో పరిశీలనకు దక్కిన గుర్తింపు

జూన్ 24 వరంగల్ జిల్లాకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యా యుడు ,వేద జ్యోతిష పరిశీలకులు బూర్గుపల్లి శ్రవణ్ కుమార్ (శ్రవణ్ శాస్త్రి)కి ఇంటర్నేషనల్ వేదిక్ ఆస్ట్రాలజీ ఫెడరేషన్ ఐవిఎఫ్ఎ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్సలెంట్ అవార్డులు ప్రధానం చేశారు ఈనెల 23న న్యూఢిల్లీలో నిర్వహించిన అంతర్జాతీయ వేద జ్యోతిష సమ్మేళనానికి వరంగల్ జిల్లా నెక్కొండకు చెందిన జ్యోతిషవాస్తు బ్రహ్మ శ్రావణ్ శాస్త్రికి ఆహ్వానం అందిన సంగతి విదితమే ఇంటర్నేషనల్ వేదిక్ ఆస్ట్రాలజీ ఫెడరేషన్ యుఎస్, ఇండియా చార్టర్లు సంయుక్తంగా న్యూఢిల్లీ లోని ప్రఖ్యాత ఇంటర్నేషనల్ హోటల్ రాడిసన్ బ్లూ లో నిర్వహించిన ఈ సదస్సుకు జమ్ములోని వైష్ణో దేవి సంస్థాన్ వ్యవస్థాపకులు పూనమ్ మాతాజీ ముఖ్య అతిథులుగా, ధరం గురు ఇంటర్నేషనల్ బ్రాండ్ అంబాసిడర్ డాక్టర్ హెచ్ ఎస్ రావత్, హీరో మోటార్స్ గ్రూపు చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ముంజాల్, మాజీ రక్షణ న్యాయ మంత్రిత్వ శాఖాధిపతి వై కే గుప్త, తోపాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు గౌరవ అతిథులుగా హాజరయ్యారు. వేద జ్యోతిష, వాస్తు, ఆధ్యాత్మిక రంగాలలో పరిశోధనలు చేసి లబ్ద ప్రతిష్టులైన ప్రముఖులను సత్కరించగా అదే వేదికపై వేద జ్యోతిషంలో రెండు దశాబ్దాలుగా సేవలందిస్తున్న శ్రవణ్ శాస్త్రికి అవకాశం వచ్చింది ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్సలెంట్ అవార్డుతో సత్కరించారు 2006-08 సంవత్సరంలో హైదరాబాద్ తెలుగు విశ్వవిద్యాలయం నుండి ఎంఏ జ్యోతిషంలో స్నాతకోత్తర డిగ్రీ అందుకున్న శ్రవణ్ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తూనే వేద జ్యోతిషంపై అభిరుచితో ప్రొఫెషనల్ ఆస్ట్రాలజర్ గా సేవలందిస్తుస్తున్నారు హైదరాబాదులోని తెలుగు విశ్వవిద్యాలయంలో 2006-08లో ఎంఏ జ్యోతిష్య శాస్త్రం అభ్యసించిన శ్రవణ్ శాస్త్రి అప్పటినుండి ప్రొఫెషనల్ ఆస్ట్రాలజర్ గా సేవలందిస్తున్నారు వివాహ సమయంలో జ్యోతిష ప్రభావం అనే అంశంపై పరిశోధనాత్మక వ్యాసాన్ని సమర్పించడం తో పాటు వ్యక్తిగత సమస్యలు జ్యోతిష్య పరిష్కారాలు (ఆస్ట్రాలజికల్ రెమెడీస్) అనే అంశంపై పరిశీలన సాగిస్తున్నారు నెక్కొండ మండలం అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న శ్రవణ్ సోమవారం స్థానిక పాత్రికేయులతో మాట్లాడుతూ ఢిల్లీ వేద జ్యోతిష సమ్మేళనంలో తనకు లభించిన గుర్తింపు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, తనపై బాధ్యత మరింత పెంచిందని అన్నారు వ్యాపార దృక్పథంతో కాకుండా వేద జ్యోతిష శాస్త్రం సేవలు సామాన్య జనబాహుళ్యంలో మేలుచేకూర్చే విధంగా పనిచేయాలని, ప్రాచీన కాలం నుండి వేద జ్యోతిషం పై పలు పరిశోధనలు సాగుతున్నా యని, 2050 నాటికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కి దీటుగా వేద జ్యోతిషం తన ప్రత్యేకతను చాటుకుంటుందన్నారు ఢిల్లీ వేదికలో పాల్గొనేలా తనకు అవకాశం కల్పించిన ఇంటర్నేషనల్ వేదిక ఆస్ట్రాలజీ ఫెడరేషన్ డైరెక్టర్లు డాక్టర్ మనీష్ శర్మ, దివ్య పిళ్ళై, అల్కాశర్మలకు , వేద జ్యోతిషములో సందేహాలను నివృత్తి చేస్తూ ప్రోత్సహిస్తున్న గురువులకు పత్రికా ముఖంగా కృతజ్ఞతలు తెలిపారు ఇంటర్నేషనల్ హాస్టల్ అవార్డు అందుకున్న స్టేట్ కన్స్యూమర్ సర్ కౌన్సిలర్ ప్రధాన కార్యదర్శి పురుగుపల్లి శ్రవణ్ కుమార్ ను కన్స్యూమర్ కన్ఫర్మేషన్ ఆఫ్ ఇండియా సి సి ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి, దక్షిణాది రాష్ట్రాల సమాఖ్య అధ్యక్షులు డాక్టర్ పల్లెపాడు దామోదర్, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగిలిచర్ల సుదర్శన్, లు అభినందించారు

# మాటిస్తే.. నెరవేరుస్తాం..

–ఒకే విడతలో రైతు రుణమాఫీ చారిత్రాత్మకం
– రైతుల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే రేవంత్ అన్న తపన
–రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయానికి ధన్యవాదాలు
– అచ్చంపేట మాజీ ఎంపీపీ రామనాథం

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-**

మాటిస్తే కాంగ్రెస్ పార్టీ నెరవేర్చుతుందని, ఒకే విడతలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చారిత్రాత్మక నిర్ణయమని అచ్చంపేట మాజీ ఎంపీపీ రామనాథం అన్నారు. ఒకే విడతలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తూ రాష్ట్ర క్యాబినెట్, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా అచ్చంపేట మాజీ ఎంపీపీ రామనాథం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీని ప్రభుత్వం చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి అని అనాదిగా రైతుల శ్రేయస్సు కోసం సంక్షేమం కోసం పాటుపడ్డ చరిత్ర కాంగ్రెస్ పార్టీది అన్నారు. తెలంగాణలో ముఖ్యమైన జల ప్రాజెక్టులన్నీ కాంగ్రెస్ హాయంలోనే నిర్మించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రతి పంటకు నీరందించాలని, ప్రతి చేనును తడపాలని రైతులను ఆర్థికంగా స్థితిమంతులను చేయాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తూ నూతన ప్రాజెక్టులకు సైతం శ్రీకారం చుడుతున్నారని తెలిపారు.

వ్యవసాయానికి పునర్వైభవం తీసుకువచ్చి రైతుల కళ్ళలో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తపన అన్నారు. అందులో భాగంగా 2 లక్షల రూపాయల రుణమాఫీని ఒకే దఫాలో చేయడంతో రైతులంతా ఆనందంతో సంబరాలు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. రైతు సంక్షేమం కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ తో పాటు రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించడంతో మెరుగైన మార్కెటింగ్ వ్యవస్థను



కల్పించడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందని తెలిపారు. రైతులకు అండగా నిలబడుతూ ఒకే దఫాలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తో పాటు రాష్ట్ర క్యాబినెట్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ ఎంఎల్ ఏ కౌశిక్ రెడ్డికి వార్నింగ్

ప్రజాగొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



జమ్మికుంట జడ్పిటిసి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రజా సమస్యలను గాలికి వదిలేసి బూడిద పంచాయితీ ముందు పెట్టుకొని పబ్బం గడుపుతున్నాడు అని వారు గుర్తు చేశారు. గత ఎన్నికల సందర్భంగా హుజురాబాద్ ఎమ్మెల్యేగా గెలిస్తే 1000 కోట్ల రూపాయలు తీసుకువచ్చి హుజూరాబాద్ నియోజకవర్గం అభివృద్ధి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది వారు గుర్తు చేశారు. హామీలన్నీ గాలికి వదిలేసి కేవలం తెలంగాణ భవన్ కాలి ఉందని అక్కడ ప్రెస్ మీట్ లు పెట్టడం తప్ప హుజురాబాద్ కు చేసేది ఏం లేదని శ్రీరామ్ శ్యామ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం లో దళిత బంధు 10 లక్షల రూపాయలకు కింద కొంతమంది లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలు మాత్రమే వచ్చాయని ఎన్నిసార్లు దళిత బంధు లబ్ధిదారులు అధికారులకు, నాయకులకు విన్నవించుకున్నప్పటికీ సమస్య పరిష్కారం కావడం లేదని వారు గుర్తు చేశారు. గత ప్రభుత్వం, హుజురాబాద్ నియోజకవర్గంలో మాజీ మంత్రి ఈటల రాజేందర్ డబుల్ బెడ్ రూమ్ పథకం కింద హుజురాబాద్ పట్టణంలో జమ్మికుంట పట్టణంలో కమలాపూర్, డబల్ బెడ్ రూమ్ నిర్మాణం చేయడం జరిగింది. వాటిని ఇంతవరకు కూడా నిరుపేద కుటుంబాలకు కేటాయించకుండా చోద్యం చూస్తున్నారని వారు ఎద్దేవా చేశారు. జమ్మికుంట మండలంలోని సైదాబాద్ గ్రామంలో అప్పటి ఎమ్మెల్సీ ఇప్పుడున్న హుజురాబాద్ ఎమ్మెల్యే చేతుల మీదుగా పట్టాదారులకు ఇండ్ల స్థలం కేటాయించినప్పటికీ కూడా లబ్ధిదారులకు చేరలేదని వారు గుర్తు చేశారు. ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు ఎమ్మెల్సీ లో కిక్కు లేదని ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి పనులు చేస్తానని హామీ ఇచ్చిన కౌశిక్ రెడ్డి కేవలం ప్రెస్ మీట్ లకే పరిమితమయ్యారని వారు గుర్తు చేశారు. గత ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ చెక్కులు కల్యాణ లక్ష్మి చెక్కులు పంచడంలో తప్ప గతంలో చేసింది ఏమీ లేదని వారు గుర్తు చేశారు. హుజురాబాద్ ఎమ్మెల్యే గతంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని ఈ సందర్భంగా జెడ్పిటిసి డిమాండ్ చేశాడు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కేవలం బూడిద పంచాయతీ ముందేసుకుని పబ్బం గడుపుతున్నారని వారి సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని వారు డిమాండ్ చేయడం జరిగింది. ఈ ప్రాంత కాంగ్రెస్ నాయకులు హుజురాబాద్ ప్రజా సమస్యలను పట్టించుకోవాలని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. కాంగ్రెస్ నాయకులు చిత్తశుద్ధి ఉంటే దళిత బంధు రెండో విడత పథకం విడుదల చేయించాలని వారికి సూటిగా ప్రశ్నించారు. హుజురాబాద్ నియోజకవర్గం లోని ప్రజా సమస్యల పైన స్పందించాలి తప్ప వ్యక్తిగత ఆరోపణ చేసుకొని ప్రజా సమస్యలను గాలికి వదిలేయడం కరెక్ట్ కాదని వారి సందర్భంగా గుర్తు చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం లో ఉన్న సమస్యలు స్థానిక ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకులు పట్టించుకోవాలని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఈ నియోజకవర్గంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లు పేదలకు పంచాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అమలు చేయాలని లేని పక్షంలో ప్రజా లు రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పిందని వారు హెచ్చరించారు.

## రైతాంగానికి రెండు లక్షల రూపాయల పంట రుణాన్ని మాఫీ చేయాలి





ఏ ఐ పి కె ఎం ఎస్ నాయకులు పాశం అప్పారావు డిమాండ్....
ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

రైతాంగానికి 2 లక్షల రూపాయల పంట రుణాన్ని మాఫీ చేయాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా నాయకులు పాశం అప్పారావు డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో వైరా తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, ప్రతినిధి బృందం మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పాశం అప్పారావు ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ, ఈ సంవత్సరం వ్యవసాయ సీజన్ ప్రారంభమైన సందర్భంగా రైతులకు ఉచితంగా ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయ పరికరాలు, బ్యాంకులలో రైతులకు కొత్త రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కల్తీ ఎరువులు పురుగు మందులు అమ్మి డీలర్లు రైతులను మోసం చేస్తున్నారని ప్రభుత్వం వీరి పైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు లోనూనావతు శ్రీను,ఎస్ కే జానీ, మేడికొండలరావు, తడ కమల సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ గుడి మాన్యం కబ్జాదారులు ఖబర్దార్



పోతరవేని క్రాంతి కుమార్ (అధ్యక్షులు మంథని మత్స్యశాఖ)
ప్రజా గొంతుక న్యూస్/మంథని/జూన్ 24

మంథని మున్సిపాలిటీ పరిధిలోని పెద్దపల్లి రహదారిని ఆనుకొని ఉన్న పోచమ్మ దేవాలయాన్ని తరతరాలు గా బోయిన్ పేటలోని తెనుగు గూడెం గొల్లగూడెం దుబ్బ గూడెం గంగాపురి మరియు మంథని ప్రజలు ఆరాధ్య దైవంగా భావిస్తూ ఎటువంటి శుభకార్యాన్ని అయినా మొట్ట మొదలుగా పోచమ్మ కొలుపుతో మొదలుపెట్టి ప్రతి యేట వనభోజనాలు ఏర్పాటు చేసుకొని అతి పవిత్రంగా చూసుకునే ఇటువంటి స్థలాన్ని కొంతమంది రాజకీయ అండదండలతో పోచమ్మ గుడి మాన్యానికి సంబంధించిన బొక్కల వాగును ఆనుకుని ఉన్న భూమిని కబ్జా చేసే ప్రయత్నం చేశారు.. మంథని లో ఇటువంటి ప్రయత్నాలు చెల్లనేరవని బోయినపేట కు సంబంధించిన కుల పెద్దలు వెంటనే ఆ కార్యక్రమం పైన తీవ్ర స్థాయిలో మండి పడి కబ్జాను ఆపడం జరిగింది.. ఇకమీదట ఎవరైనా గుడి జోలికి వచ్చిన గుడి స్థలాల జోలికి వచ్చిన సహించేది లేదని ఎంతటి వారినైనా పోచమ్మ బలి తీసుకుంటుందని ఇకమీదట ఇలాంటివి జరగకుండా ఉండాలంటే ప్రభుత్వం చొరవ తీసుకొని ఆ గుడి మాన్యానికి ప్రహరీ గోడ నిర్మించి వనభోజనాలకు తగిన సౌకర్యాలు చెట్లను పెంచడం నీటి వసతి ఏర్పాటు చేసి పోచమ్మ గుడి అభివృద్ధి చేసే విధంగా ప్రణాళిక రచించాలని తెలియపరచడం జరుగుతుంది..ఈ కార్యక్రమం లో అన్ని కులాల పెద్దలు పోతరవేని లక్ష్మీరాజం(అర్జున్), సబ్బని సమ్మయ్య,పొలు కనకరాజు,గుండా రాజు,కుంట బద్రి,మబ్బు నాగరాజు,పర్శవెన ఓదెలు,%=ఎ% రాజు,పర్శవెన మోహన్,బంగారు మధునయ్య,మోసం కొమురయ్య,అంబటి కొమురయ్య,మోసం నర్సయ్య,అంబటి సత్తన్న,అంబటి నర్సింగ్,బత్తుల సత్యనారాయణ,బూర్ల శ్రీనివాస్,నల్లి శంకర్,నల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డును ఆక్రమించి వ్యాపారం చేసే వ్యాపారస్తులకు జరిమానాలు వేసిన మున్సిపల్ కమిషనర్



ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్//నల్లగొండ
జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం// హాలియా//

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీలోని రోడ్డు ను ఆక్రమించి వ్యాపారం చేస్తున్న వ్యాపారస్తులకు తేదీ.24.06.2024 నాడు, 2000 రూపాయల వరకు జరిమానాలు విధించిన హాలియ మున్సిపల్ కమిషనర్ యం డి మున్వర్ అలీ హాలియా ఎస్ ఐ సతీష్ రెడ్డి,మరియు పోలీసులు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా రోడ్డును ఆక్రమించి వ్యాపారం చేసే వ్యాపారస్తులకు జరిమానాలు విధిస్తామని హెచ్చరించిన మున్సిపల్ కమిషనర్,హాలియా ఎస్.ఐ తెలియజేశారు

## కార్మికులకు రావలసిన వేతనాలు వెంటనే చెల్లించాలి



-ఐ ఎఫ్ టీ యు డిమాండ్.....
ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

గ్రామపంచాయతీ కార్మికులకు ఆరు నెలల నుండి రావలసిన జీతాలను తక్షణమే చెల్లించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు వైరా ఏరియా కమిటీ ఆధ్వర్యంలో మండల ప్రజాపరిషత్తు అధికారికి ప్రతినిధి బృందం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టు యు వైరా ఏరియా కార్యదర్శి ఎల్లదండి బాబు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు ఆరు నెలల నుండి జీతాలు రాకపోవటం వలన కార్మికులు అర్ధాకలితో జీవిస్తున్నారని, అనారోగ్యం సంభవిస్తే హాస్పిటల్ లో వైద్యం చేయించుకోవడానికి చేతిలో డబ్బులు లేవని, పిల్లలను చదివించుకోవటానికి కూడా చేతిలో డబ్బులు లేని పరిస్థితి అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను పెంచాలని, పరికరాలను అందుబాటులో ఉంచాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సి వై పుల్లయ్య,కుదురుపాక దర్గయ్య,గడ్డం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సకిని రామచంద్రయ్య పార్థివ దేహానికి నివాళులర్పించిన డాక్టర్ తెల్లం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లామణుగూరు మండలంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత కీ,,శే,, సకిని రామచంద్రయ్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఇచ్చిన భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు.ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య.ఈ కార్యక్రమంలో ఎండి నవాబ్,శ్రీనివాస్ మరియు స్థానిక మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ పిల్లలకు బ్యాగ్ మరియు బుక్ పంపిణి



ప్రజాగొంతుక న్యూస్ // భీమాదేవరపల్లి

సేవాభారతి వరంగల్ విభాగ్

ముల్కనూర్ శాఖ వారి ఆధ్వర్యంలో మన ముల్కనూర్ బుడగ జంగల కాలనీ స్కూల్ లో పిల్లలకు స్కూల్ బాగ్స్ మరియు ఎక్సమ్ పడ్స్ పంపిణీ చేయడం చేసారు .ఇట్టి కార్యక్రమం స్కూల్ హెడ్ మాస్టర్ సురేందర్ అధ్యక్షతన హన్మకొండ నగర్ సేవా ప్రముఖ్ నామసాని రాంబాబు గారి ఆధ్వర్యం లో నిర్వహించారు ఈ కార్యక్రమం లో సేవా భారతి సభ్యులు డాక్టర్ దార్న అరుణ్, దొంగల కొమురయ్య,కర్ణాకంటి రమణ,చిత్తారి శ్రీను,అక్షయ్,శివ వార్డ్ మెంబెర్ రవీందర్ మరియు స్కూల్ స్టాఫ్ పిల్లలు పాల్గొన్నారు పిల్లలకు చదువు మరియు క్రమశిక్షణ యొక్క ప్రాముఖ్యతను తెలియచేయజేశారు.